# నవభూమి హైదరాబాద్

03 సెప్టెంబర్,2025 బుధవారం|పేజీలు:14

www.epaper.navabhoomi.in


# సైబర్ నేరాలు పోలీసులకు సవాల్

- తెలంగాణ పోలీస్ దేశంలోనే ఉత్తమమైనది
- ట్రిపుల్ ఐటీలో 'వ్యూహా ల్యాబ్స్'ఇన్నోవేషన్ హబ్
- ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర డిజిపి డా.జితేందర్





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, సెప్టెంబర్ 2:** సైబర్ నేరాలు అటు పోలీసులకు ఇటు ప్రజలకు పెను సవాలుగా మారాయని తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ అన్నారు. గచ్చిబౌలిలోని త్రిబుల్ ఐటీ క్యాంపసులో ఐఐఐటి హైదరాబాద్- తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సంయుక్తంగా స్థాపించిన "వ్యూహ ల్యాబ్స్"ను మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి) 28వ వార్షికోత్సవం సందర్భంగా ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిజిపి ప్రసంగిస్తూ చిన్న ఆలోచనలే పెద్ద సంస్థలుగా రూపాంతరం చెందడానికి దోహదం చేస్తాయని తెలిపారు. సైబర్ నేరాల నిరోధం, దర్యాప్తు వేగవంతం, సామర్థ్యాన్ని పెంచుకోవడానికి ఈ స్టార్టప్ ఎంతగానో దోహదం చేస్తుందని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే తెలంగాణ రాష్ట్రంలో ఈ ఆరు నెలల కాలంలో సైబర్ క్రైమ్ 20 శాతం తగ్గిందని వెల్లడించారు. తెలంగాణ పోలీసు శాఖ దేశంలోనే అత్యుత్తమమైనదని పేరుగాంచిందని పేర్కొన్నారు. ఈ సైబర్ నేరాల నూతన ఆవిష్కరణలు పోలీసులకు, ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ షిఖా గోయల్ మాట్లాడుతూ అత్యుత్తమ పరిశోధనలకు పేరుగాంచిన ట్రిపుల్ ఐటీతో కలిసి సైబర్ ఇన్నోవేషన్ హబ్‌ను నెలకొల్పడం సమాజానికి ఎంతో మేలు కలుగుతుందని అన్నారు. సైబర్ నేరాలు మన అందరినీ లక్ష్యంగా చేసుకుని ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోయాయని తెలిపారు. టిజిసిఎస్బి-ఐఐఐటిహెచ్ భాగస్వామ్యంతో నెలకొల్పిన వ్యూహ ల్యాబ్స్ ద్వారా భవిష్యత్తులో పోలీసు వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. అవగాహన ఒప్పంద పత్రాలపై (ఎంఓయు) పోలీసు అధికారులు, త్రిబుల్ ఐటీ ప్రొఫెసర్లు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐ లాబ్స్ క్యాపిటల్ చైర్మన్ శ్రీని రాజు, ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ సందీప్ కె శుక్లా, ప్రొఫెసర్ పిజె నారాయణన్, మాదాపూర్ జోన్ డిసిపి డాక్టర్ వినీత్, పలువురు పోలీసు అధికారులు, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన పూర్వ విద్యార్థులను సత్కరించి అవార్డులను బహుకరించారు.

# మహోన్నత ఆశయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

- సిమెంటు, స్టీలు పరిశ్రమలు భాగస్వాములు కావాలి
- మానవీయకోణంతో ప్రజా ప్రభుత్వం చేపట్టిన భారీ సంక్షేమ పథకం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

3

**హైదరాబాద్ నవభూమి ప్రతినిది, సెప్టెంబర్ 2 :** ప్రజా ప్రభుత్వం మహోన్నత ఆశయంతో మానవీయకోణంలో, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల భారీ సంక్షేమ పథకం విజయవంతం చేసేందుకు రాష్ట్రంలోని సిమెంటు, స్టీలు పరిశ్రమలు భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కోరారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తో కలిసి సిమెంటు, స్టీలు పరిశ్రమల యజమానులు, అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. 22,500 కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించి ఇప్పటికే రాష్ట్రంలో వేగంగా ఇళ్ల నిర్మాణం చేస్తుందని తెలిపారు. స్టీలు సిమెంటు పరిశ్రమలను ఈ రాష్ట్రంలో ఎంతగానో ప్రోత్సహించాం మానవీయ కోణంలో ఆలోచించి ఇందిర ఇళ్ల నిర్మాణానికి స్టీలు, సిమెంటు ధరలు తగ్గించి, భారీ బవంతుల నిర్మాణానికి ఏ విధమైన నాణ్యతతో సిమెంటు, స్టీలు సరఫరా చేస్తారో అందుకు ఏమాత్రం నాణ్యతలో రాజీ పడకుండా ఇందిరమ్మ ఇళ్లకు సిమెంటు, స్టీలు అందించాలని తెలిపారు. పేద కుటుంబాలకు



సంబంధించిన సంక్షేమ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత అంటే 10 సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో అమలు అవుతుంది, రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములై చేయూతనివ్వాలని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. పెద్ద , చిన్న అనే అంతరం లేకుండా కంపెనీలన్నీ ఒకే ధరకు సిమెంటు, స్టీలు సరఫరా చేయాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

రాష్ట్రంలో పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నాం, ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పరిశ్రమలు హైదరాబాద్ తో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తున్నాయి భవిష్యత్తులో రాష్ట్రంలో సిమెంటు, స్టీలు ఉత్పత్తులకు భారీ డిమాండ్ ఏర్పడుతుంది,




# వైఎస్ స్ఫూర్తితోనే ప్రజాపాలన

వైఎస్ పేరెత్తితేనే ఉచిత విద్యుత్ గుర్తుకు వస్తుంది.. పేదలకు ఆరోగ్యశ్రీ వరం

- సీఎం రేవంత్ రెడ్డి








**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 2 :** సమకాలీన రాజకీయాల్లో అధికారం ఉన్నపుడు మిత్రులు గా వస్తారు..అధికారం పోయాక మాయం అవుతారు చదువుకునే రోజుల నుండిమరణం వరకు వైఎస్ కి కేవీపీ రామచంద్ర రావు తోడు నీడగా నిలబడ్డారు రైతుల కోసం,వ్యవసాయం దండగ కాదు పండుగ అని చెప్పడానికి వైఎస్ పని చేశారు కేవీపీ రామచంద్ర రావు లాగా ఉంటానని కొంతమంది నా దగ్గరకి వస్తున్నారు. ఈ తరానికి ఒకే వైఎస్,ఒకే కేవీపీ ఉంటారు..వారికి ప్రత్యామ్నాయం లేదు తప్పులను తన ఖాతాలో,మంచిని వైఎస్ ఖాతాలో కేవీపీ వేసే వారు సర్వం త్యాగం చేయగల గుణం,సమస్యలను ఎదురుకునే శక్తి కేవీపీ కి ఉంది దేశం లో ఏ రాష్ట్రంలో ప్రభుత్వాలు ఏర్పాటు చేసినా ఉచిత విద్యుత్ ఇవ్వాల్సిందే అన్నట్లుగా వైఎస్ ప్రభావితం చేశారు ఉచిత విద్యుత్ పైన తొలి సంతకం చేయడం తో పాటు రైతుల విద్యుత్ బకాయిలను,వారిపైన పెట్టిన కేసు లను వైఎస్ రద్దు చేశారు 2 రూపాయలకు కిలో బియ్యాన్ని రూపాయికె ఇచ్చారు ఉచిత కరెంట్ అంటేనే వైఎస్ పేరు గుర్తుకు వస్తుంది ఫీజు రీయంబర్స్ మెంట్,ఆరోగ్య శ్రీ వంటి పథకాలను ఎవరు అధికారంలోకి వచ్చినా కొనసాగించాల్సి వస్తుంది తెలంగాణలో 3.10 కోట్ల మందికి ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నాం

ఇందులో వైఎస్ స్ఫూర్తి ఉంది అధికారంలోకి వచ్చిన 3 నెలలోనే 2 లక్షల రైతు రుణ మాఫీ చేస్తాం 25,35,694 మంది రైతులకు 20,617 కోట్ల రుణ మాఫీ చేసి రుణ విముక్తి కల్పించాం వరి వేస్తే ఊరే అని గత సీఎం అంటే మేం వరి వేస్తే 500 రూపాయల బోనస్ ఇచ్చాం,చివరి గింజ వరకు కొన్నాం రాష్ట్రం లో ప్రకృతి వ్యవసాయంకోసం ప్రణాళికలు తయారు చేస్తాం తెలంగాణ లో కరవు,వలసలను నివారించడం కోసం గోదావరి జలాలను తీసుకు రావడానికి వైఎస్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ను చేపట్టారు నల్గొండ ఫ్లోరైడ్ సమస్య పరిష్కారం కోసం ఎస్ ఎల్ బీ సీ ని వైఎస్ చేపట్టారు 30 కిలో మీటర్ల సొరంగం తవ్విన తర్వాత పనులు ఆపేశారు ఎస్ ఎల్ బీ సీ ని మా ప్రభుత్వం పూర్తి చేసి రైతుల కలను నెరవేరుస్తుంది నా జీవిత ఆశయం రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడమేనని వైఎస్ గతం లో ప్రకటించారు నేను,వైఎస్ షర్మిల రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడం కోసం అవిశ్రాంతంగా పని చేస్తాం వైఎస్ ముఖ్యమంత్రి గా ఉన్నపుడు ప్రతిపక్ష ఎం ఎల్ ఏ గా అసెంబ్లీ లో బడ్జెట్ పైన ప్రభుత్వాన్ని నిలదీశాను మొదటి సారి ఎం ఎల్ ఏ అయినప్పటికీ నా విమర్శలకు వైఎస్ సభ లో సమాధానం ఇచ్చారు కోపం అనే నరం తెగిపోయిందని వైఎస్ చెప్పారు అధికారం లో ఉన్నపుడు అహంకారం లేకుండా ఆలోచన తో ప్రతిపక్షాలకు వైఎస్ సమాధానం చెప్పారు.

# పేదరికం వల్ల చదువు మానేసిన ఇద్దరు పిల్లలను తిరిగి స్కూల్లో చేర్పించిన బిజెపి నేత జక్కుల కిరణ్ ముదిరాజ్



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి సర్కిల్ 137 వ డివిజన్ పరిధిలోని వినాయక నగర్ లోగల బుడగ జంగాల వీధిలో నివసిస్తున్న తూర్పాటి ఎల్లమ్మ మనవడు, మనవరాలు పేదరికం వల్ల చదువు మానేశారు. విషయం తెలుసుకున్న మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా బిజెపి సీనియర్ నాయకుడు జక్కుల కిరణ్ ముదిరాజ్ మంగళవారం ఎల్లమ్మ నివాసానికి వెళ్లి వారి మనుమడు, మనుమరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. చదివించే స్తోమత తమకు లేదని అందుకే చదువులు మానిపించామని చెప్పటంతో జక్కుల కిరణ్ ముదిరాజ్ ఎల్లమ్మ కు నచ్చజెప్పి ఇద్దరి పిల్లలను నేరేడ్ మేట్ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. వారికి అవసరమైన పుస్తకాలను ఇతర సామాగ్రిని ఇప్పించటమే కాకుండా ఆర్థిక సహాయం కూడా అందజేశారు. ఈ ఇద్దరు పిల్లల విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తనకు తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా జక్కుల కిరణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎవరు కూడా పేదరికముతో చదువులు మనేయావద్దని ఎవరికైనా అలాంటి పరిస్థితులుఉంటే తనకు సమాచారం ఇస్తే వారికి సంపూర్ణంగా సహకరిస్తానని ఆయన పేర్కొన్నారు. వినాయక నగర్ డివిజన్ పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్నా కూడా తన దృష్టికి తీసుకువస్తే చిత్తశుద్ధితో పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన కిరణ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకుడు శ్రీకాంత్ యాదవ్ తో పాటు పలువురు పాల్గొన్నారు

# 429 గిరిజన ఆవాసాలకు రూ. 700 కోట్లతో రోడ్ల నిర్మాణం

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 2 :** గిరిజన తండాలకు రోడ్ల విషయంలో ప్రభుత్వం ప్రధాన దృష్టి మొన్నటి వరదలకు కొన్ని జిల్లాలో రోడ్లు దెబ్బతిన్నాయి. జీవో 240 ప్రకారం నిధుల మంజూరు 429 గిరిజన ఆవాసాలకు 700 కోట్లతో రోడ్ల నిర్మాణం ఐటీడీఏ పరిధిలోని 236 ఆమ్లెట్ గ్రామాలకు రోడ్లకు నిధుల మంజూరు ఎస్టి సబ్ ప్లాన్ ద్వారా నిధుల మంజూరు త్వరలోనే టెండర్లు పిలుస్తాం తెలంగాణలో 10 ఏళ్లపాటు గత ప్రభుత్వం గిరిజన తండాలను పట్టించుకోలేదు నిధులు విడుదల చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి సీతక్కలకు ధన్యవాదాలు

# 5న సీఎంచే జీపీఓలకు నియామక పత్రాలు: సీఎస్

**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 2 :** నూతనంగా నియమితులైన 5000 మంది విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లకు ఈ నెల 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చే నియామక పత్రాలను అందజేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలియజేశారు. వీఆర్వోలకు నియామక పత్రాలను మాదాపూర్ లోని హైటెక్స్ లో 5వ తేదీ నాలుగు గంటలకు అందజేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తదితర మంత్రులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లపై నేడు సంబంధిత కార్యదర్శులు ఉన్నతాధికారులతో సి.ఎస్. టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల నుండి ఎంపికైన వీఆర్వోలు మధ్యాహ్నం రెండు గంటల లోపు హైటెక్స్ చేరుకునేలా ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారికి దాదాపు 120 కి పైగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్.టి.సి ఎం.డి ని ఆదేశించారు. ఈ బస్సుల పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణను చేపట్టాలని సైబరాబాద్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో రోడ్డు భవనాలు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రెవిన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, ఫైర్ సర్వీస్ డీజీ నాగిరెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, సంస్కృతి శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ పాల్గొన్నారు

# జేఎన్‌టీయూహెచ్, సింగరేణిల మధ్య కీలక అవగాహన

- విద్యా, పరిశోధనల్లో సహకారం
- సమావేశంలో పాల్గొన్న వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, డాక్టర్ కె. వెంకటేశ్వరరావు, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్‌లు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 2 :** జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మధ్య పరిశోధన, అభివృద్ధి సహకారాలపై ఒక కీలక సమావేశం జరిగింది. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ హైదరాబాద్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మంథని లలో సింగరేణి యొక్క కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాలపై ఈ చర్చలు ప్రధానంగా సాగాయి. జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు, సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (ఫైనాన్స్) ఎన్. బలరామ్ (ఐఆర్ఎస్)తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధికారులు రెండు సంస్థల మధ్య సాధ్యమయ్యే సహకార అవకాశాలపై ఒక ప్రజెంటేషన్ ఇచ్చారు. డిమాండ్, సైడ్ డ్రివెన్ రీసెర్చ్ పట్ల విశ్వవిద్యాలయం అనుసరిస్తున్న విధానాన్ని బలరామ్ ప్రశంసించారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ హైదరాబాద్ తో కలిసి పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి తాము ఆసక్తిగా ఉన్నామని ఆయన తెలిపారు. అంతేకాకుండా, మంథనిలోని యూనివర్సిటీ కళాశాల అయిన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మంథని అవసరాలను తీర్చడానికి ప్రత్యేకంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను (అప్‌స్కిల్లింగ్ ఇనిషియేటివ్స్) రూపొందించే విషయమై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించారు. భవిష్యత్తులో ఈ రెండు సంస్థల మధ్య సమన్వయంతో కూడిన కార్యక్రమాలు చేపట్టేందుకు ఈ సమావేశం ఒక వేదికగా నిలిచిందని యూనివర్సిటీ అధికారులు అభిప్రాయపడ్డారు.

# అపర భగీరథుడు, గొప్ప పరిపాలనాదక్షుడు వైఎస్ రాజశేఖర రెడ్డి

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం
- కేపీహెచ్‌బీ టెంపుల్ బస్‌స్టాప్ వద్ద నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు
- వైఎస్సార్ చూపిన మార్గంలోనే రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ పాలన కొనసాగింపు





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 2 :** దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి అపర భగీరథుడని, సంక్షేమం, అభివృద్ధి పనులతో ప్రజా రంజక పాలన అందించిన గొప్ప పరిపాలనాదక్షుడని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం కొనియాడారు. వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం కేపీహెచ్‌బీ టెంపుల్ బస్‌స్టాప్ వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి మరియు వైఎస్సార్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వైఎస్సార్ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. 108, 104 అంబులెన్స్, ఆరోగ్యశ్రీ పథకాలను ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలకు వైద్యం చేరువ చేశారని ప్రశంసించారు. అన్నదాతలకు సాగు కోసం నీరందించిన అపర భగీరథుడు ఆయనేనని, ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ, ఉచిత కరెంట్ అందించి రైతు బాంధవుడిగా నిలిచారని అన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాల కుటుంబాల్లో విద్య కుసుమాలు వికసించేలా చేశారని చెప్పారు.

వైఎస్సార్ చూపిన స్ఫూర్తిదాయక మార్గంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల జస్వంత్ రావు, మేకల మైకేల్, డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, రేష్మా, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్ ఫణింద్ర, అప్పారావు, రంగస్వామి, వనజ, యమున, వాణి, ప్రణతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వైఎస్సార్ అభిమానులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులర్పించారు.

# అట్లాంటాలో ఘనంగా గణేష్ ఉత్సవాలు

- కమ్మింగ్ పట్టణంలో నిమజ్జన ఊరేగింపు



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, సెప్టెంబర్ 2:** గణేష్ నవరాత్రి ఉత్సవాలను అమెరికా దేశంలోని తెలుగు ప్రజలు పలుచోట్ల ఘనంగా జరుపుకుంటున్నారు. జార్జియా రాష్ట్రంలోని అట్లాంటా నగరంలో గల కమ్మింగ్ పట్టణంలోని స్టేబుల్ గేటెడ్ కమ్యూనిటీలో వినాయక నవరాత్రి వేడుకలను అక్కడి తెలుగు కుటుంబాలు అత్యంత వైభవంగా నిర్వహించాయి. హైదరాబాద్‌కు చెందిన ఐటీ ఇంజనీర్ కాటేపల్లి శివ ప్రసాద్ పురోహితుడిగా వేద మంత్రాల నడుమ అక్కడి గేటెడ్ కమ్యూనిటీలో ఈ నవరాత్రి ఉత్సవ పూజలను నిర్వహించారు. అక్కడి తెలుగువారు పెద్ద సంఖ్యలో వేడుకలలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజాదికాలను అత్యంత సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా మట్టి వినాయకుడి నిమజ్జన క్రతువును అంగరంగ వైభవంగా పూర్తి చేశారు. చిన్నారుల భక్తి పాటలు, నృత్యాలు, వినాయకుడి పద్యాలతో వేడుకలు ఎంతో సందడిగా నిర్వహించినట్లు శివప్రసాద్ తెలిపారు. ఈ నవరాత్రి ఉత్సవాలలో శిరీష, రఘు, సంతోష్, పవన్, కిరణ్, సునీల్, దివ్య, శిరీష, ప్రవీణ, హారిక, విష్ణు, రేష్మ, లలిత, కావ్య, రోహిణి, హరిత, రామకృష్ణ, నిశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీ హిల్స్ నియోజకవర్గ ఓటర్ల జాబితా ముసాయిదా విడుదల, 3,92,669 మంది ఓటర్లు నమోదు

## సీఈవో సి. సుదర్శన్ రెడ్డి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 2:** తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి మంగళవారం జూబ్లీ హిల్స్ 61వ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఓటర్ల జాబితా ముసాయిదాను విడుదల చేశారు. ఈ జాబితాలో మొత్తం 3,92,669 మంది ఓటర్లు నమోదు కాగా, పౌరులు తమ అభ్యంతరాలు దరఖాస్తులను సెప్టెంబర్ 17 వరకు సమర్పించేందుకు అవకాశం కల్పించారు. ముసాయిదా జాబితాలో 2,04,288 మంది పురుష ఓటర్లు, 1,88,356 మంది మహిళా ఓటర్లు, 25 మంది 'ఇతర' విభాగంలో నమోదయ్యారు. సీఈవో కార్యాలయం ప్రకారం, ఓటింగ్ కోసం 139 భవనాల్లో 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఓటర్లు తమ పేర్లు వివరాలను ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో, నియమిత పోలింగ్ స్టేషన్లలో లేదా సీఈవో తెలంగాణ పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో తనిఖీ చేసుకోవచ్చు. చేర్పులు, తొలగింపులు, సవరణలు లేదా బదిలీల కోసం ఫారమ్ 6, 7, 8 ద్వారా దరఖాస్తులు సమర్పించవచ్చు. అభ్యంతరాలను సెప్టెంబర్ 25 నాటికి పరిష్కరిస్తారు. అంతిమ ఓటర్ల జాబితా 2025 సెప్టెంబర్ 30న ప్రచురితం కానుంది. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి నిర్ణయాలపై అప్పీళ్లను ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1950 యొక్క సెక్షన్ 24 కింద దాఖలు చేయవచ్చు, రెండవ అప్పీల్‌ను ముఖ్య ఎన్నికల అధికారికి సమర్పించవచ్చు

# తెలంగాణ రాష్ట్రంలో రాగల 3 రోజుల వరకు వర్షాలు

## వాతావరణ హెచ్చరికలు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 2 :** వాతావరణ విశ్లేషణ (ఈరోజు ఉదయం 08:30 ఆధారంగా) : వాయువ్య బంగాళాఖాతం ప్రాంతంలో కేంద్రీకృతమైన ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఈరోజు ఉదయం 05:30 గంటలకు అదే ప్రాంతంలో ఒక అల్పపీడన ప్రాంతం ఏర్పడి ప్రస్తుతం అదే ప్రాంతంలో కొనసాగుతోంది. రానున్న 24 గంటల్లో ఈ అల్పపీడనం మరింత బలపడి అటు పెమ్మట 24 గంటలలో ఒరిస్సా తీరాన్ని దాటే అవకాశం ఉంది. రుతుపవన ద్రోణి ఈరోజు బికనీర్, జైపూర్, డాత్యా, సిద్ధి, ఝూర్సుగూడ, పూరి అటు నుండి ఆగ్నేయ బంగాళాఖాతం ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం కేంద్రం వరకు కొనసాగుతోంది.

**రాగల 3 రోజులకు వాతావరణ సూచన:**

ఈరోజు రేపు రాష్ట్రంలోని చాలా జిల్లాలలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కొన్నిచోట్ల కురిసే అవకాశం ఉంది ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది వాతావరణ హెచ్చరికలు ఈరోజు ,రేపు రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది ఈరోజు రేపు ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులు గంటకు 30 నుంచి 40 కి మీ వేగంతో ఈదురుగాలులు తో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది

# మహోన్నత ఆశయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

**(1వ పేజీ తరువాయి)** రాష్ట్రంలో సిమెంటు, స్టీలు పరిశ్రమల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని తక్కువ ధరకు, నాణ్యతతో కూడిన సిమెంటు, స్టీలను సరఫరా చేయాలని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో ప్రభుత్వ పథకాలకు సిమెంటు కంపెనీలు అందిస్తున్న ధరను సమావేశంలో మంత్రులు సమీక్షించారు. 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సుమారు 50 లక్షల మెట్రిక్ టన్నుల సిమెంటు, 27.75 లక్షల మెట్రిక్ టన్నుల స్టీలు అవసరం అవుతుందని అధికారులు పరిశ్రమల యజమానులు, నిర్వాహకులకు వివరించారు.

ప్రభుత్వం మానవీయ కోణంలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రోత్సహం అందించే అవకాశం కలగడం అదృష్టంగా భావిస్తున్నామని సిమెంటు, స్టీలు కంపెనీల యజమానులు, ప్రతినిధులు తెలిపారు. పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో వీలైనంత త్వరగా స్టీలు, సిమెంటు పరిశ్రమల యాజమాన్యాలు, ప్రతినిధులు సమావేశమై ధరలు ఫైనల్ చేస్తామని కంపెనీల ప్రతినిధులు తెలిపారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అధికారులకు జేఎన్‌టీయూహెచ్‌లో శిక్షణ

- రాజా బహదూర్ వెంకట రామారెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీ, జేఎన్‌టీయూహెచ్‌ల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం
- ఎస్పీ స్థాయి అధికారులకు సైబర్ నేరాల దర్యాప్తు, సైబర్ సెక్యూరిటీపై స్వల్పకాలిక కోర్సులకు అంగీకారం





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 2 :** రాష్ట్రంలోని పోలీసు అధికారులకు సైబర్ నేరాల పరిశోధన, సైబర్ సెక్యూరిటీపై శిక్షణ ఇచ్చేందుకు రాజా బహదూర్ వెంకట రామారెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీ, తెలంగాణ ప్రభుత్వం, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ మధ్య ఉద్దేశ్య లేఖ మార్పిడి జరిగింది. మంగళవారం జేఎన్‌టీయూహెచ్ లోని యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీసు సంబంధిత డేటాపై సంయుక్త అధ్యయనాలు, ఎస్పీ స్థాయి అధికారులకు సైబర్ నేరాల దర్యాప్తు, సైబర్ సెక్యూరిటీ పై స్వల్పకాలిక కోర్సులను నిర్వహించడం వంటి అంశాలపై ఇరు సంస్థలు అంగీకరించాయి. ఈ ఒప్పందంలో భాగంగా జేఎన్‌టీయూహెచ్ లోని సైబర్ సెక్యూరిటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో ఉన్న వసతులను పోలీస్ అధికారులు వినియోగించుకోనున్నారు. ఈ సిఓఈ ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు, నిపుణులు, సాధారణ ప్రజల కోసం సైబర్ సెక్యూరిటీ, సైబర్ క్రైమ్ దర్యాప్తు, డిజిటల్ ఫోరెన్సిక్స్ రంగాల్లో వర్క్‌షాప్‌లు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ ఎల్ ఓ ఎల్ ఆర్.బి.వి.ఆర్.ఆర్.టి.పి.ఎ.డైరెక్టర్ అభిలాషా బిష్ట్ ఐపీఎస్, జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి లు ఒప్పంద పత్రాలను మార్పిడి చేసుకున్నారు. అనంతరం జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు, విశ్వవిద్యాలయం గురించి, దాని విద్యా కార్యక్రమాలు, కన్సల్టెన్సీ సేవలు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ సహకారం ఇరు సంస్థలకు, సమాజానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.బి.వి.ఆర్.ఆర్.టి.పి.ఎ. అకడమిక్ వింగ్ ఎస్పీ అండ్ డిప్యూటీ డైరెక్టర్ జి. కవిత, రెక్టర్ డాక్టర్ కె. విజయ కుమార్ రెడ్డి, డీఈఐఎస్ డైరెక్టర్ అండ్ సైబర్ సెక్యూరిటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఆర్. శ్రీదేవి, డీఏపీ డైరెక్టర్ డాక్టర్ వి. కామాక్షి ప్రసాద్, కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీలతతో పాటు ఇరు సంస్థల అధికారులు పాల్గొన్నారు.

# గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ సీఎండిగా సునీల్ కటారియా బాధ్యతలు

**ఖైరతాబాద్ సెప్టెంబర్ 02 (నవభూమి ప్రతినిధి)–** గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ (గోద్రేజ్ ఆగ్రోవెట్), సునీల్ కటారియా సెప్టెంబర్ 1, 2025 నుండి ఐదు సంవత్సరాల పదవీకాలానికి కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (.సి ఈ ఓ) మేనేజింగ్ డైరెక్టర్. (ఎం డి) గా అధికారికంగా బాధ్యతలు భారతదేశంలో ప్రముఖ వైవిధ్యభరితమైన వ్యవసాయ వ్యాపార సంస్థ అయిన గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ (గోద్రేజ్ ఆగ్రోవెట్), సునీల్ కటారియా సెప్టెంబర్ 1, 2025 నుండి ఐదు సంవత్సరాల పదవీకాలానికి కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ( సి ఈ ఓ) మరియు మేనేజింగ్ డైరెక్టర్ ( ఎం డి) గా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారని ఈరోజు ప్రకటించింది. శ్రీ కటారియా మే 2025లో గోద్రేజ్ ఆగ్రోవెట్ యొక్క సి ఈ ఓ మరియు.ఎండినియమితంగానియమితులయ్యారు. మారికో లిమిటెడ్, గోద్రేజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ మరియు రేమండ్



లిమిటెడ్ వంటి ప్రముఖ సంస్థలతో మార్కెటింగ్, అమ్మకాలు మరియు నాయకత్వ పాత్రలలో ఆయనకు ఇరవై సంవత్సరాలకు పైగా అనుభవం ఉంది, వ్యాపార మార్పు, మార్కెట్ వృద్ధి మరియు సంస్థలను మెరుగుపరచడంలో సంవత్సరాలుగా ఖ్యాతిని సంపాదించారు. గోద్రేజ్ ఆగ్రోవెట్‌లో, నేటి అభివృద్ధి చెందుతున్న వ్యాపార దృశ్యంలో అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో సామర్థ్యాలను నిర్మించడంపై పదునైన దృష్టితో కంపెనీని తదుపరి దశ వృద్ధి మరియు ఆవిష్కరణలకు ఆయన నడిపిస్తారు.

# మదీనగూడ గణేష్ మండపం వద్ద అన్నదానం

- పూజలో పాల్గొన్న శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, హఫీజ్ పేట్ కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్





**శేరిలింగంపల్లి ప్రతినిధి–నవభూమి, సెప్టెంబర్ 2:** వినాయక చవితి పండుగను పురస్కరించుకుని హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మదీనగూడలో శ్రీ హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద మంగళవారం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. హఫీజ్ పేట్ డివిజన్ బిజెపి కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ సహకారంతో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు బోయిని మహేష్ యాదవ్, స్థానిక బిజెపి నాయకులతో కలిసి అనూష మహేష్ యాదవ్ పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనంతరం పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ ప్రతి ఇంటా విఘ్నేశ్వరుని కటాక్షం సదా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, వారు చేపట్టే పనుల్లో ఎలాంటి విఘ్నాలు ఎదురుకాకుండా విజయాలు సాధించాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించానని అన్నారు. ఈ పూజ కార్యక్రమంలో శ్రీ హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు సురేష్ కురుమ, కుమార్, శంకర్, ఆంజనేయులు, దినేష్, శ్రీనివాస్ యాదవ్, కాలనీవాసులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

■ బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్






**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 2:** గత కొద్దిరోజులుగా బిఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తూ ఎమ్మెల్సీ కవిత చేసే పనుల వలన పార్టీకి నష్టం జరుగుతుందని గుర్తించి, పార్టీకి నష్టం కలిగించే వ్యక్తి ఎవరినైనా ఉపేక్షించేది లేదని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీఆర్ఎస్ అంటే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ, 60 లక్షల మంది సైనికులు, నాయకులు, కార్యకర్తలు ఉన్న సైన్యం. కేసీఆర్ గతంలోనే చెప్పారు తప్పు చేస్తే కుటుంబ సభ్యులనైనా సహించమని చెప్పారు. కన్నకూతురు కంటే కూడా కష్టం లో పార్టీకి అండగా ఉన్న కార్యకర్తల భవిష్యత్తు ముఖ్యమని తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయం. పార్టీ కంటే ఎవరు పెద్ద వారు కాదనే విషయం ఈ నిర్ణయంతో స్పష్టమైంది, ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డారు, ఈరోజు పార్టీ కోసం కన్న బిడ్డను కూడా వదులుకున్న గొప్ప నాయకుడు కేసీఆర్ గారు

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ బండి రమేష్
- ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది
- కూకట్ పల్లి మండల కార్యాలయాల్లో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేత





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 2 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అగ్ర ప్రాధాన్యత ఇస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. మంగళవారం ఆయన కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలానగర్, కూకట్ పల్లి మండల కార్యాలయాల్లో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొత్తం 163 మంది లబ్ధిదారులకు రూ.1 కోటి 63 లక్షల 18 వేల 908 విలువ గల చెక్కులను పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో కొందరికే పరిమితమైన సంక్షేమ ఫలాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ లభిస్తాయని ఆయన హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని బండి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా మండలాల అధికారులు పాల్గొన్నారు.

# పలు గణేశ్ మండపాలను సందర్శించిన శిరీష సత్తూర్





**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 2 :** నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ సందర్శించారు. మంగళవారం ఆమె ఎన్టీఆర్ నగర్, పీజేఆర్ నగర్, మహదేవపూర్ కాలనీ, మియాపూర్, జన్మభూమి కాలనీ, తులసివనం అపార్ట్‌మెంట్ తదితర ప్రాంతాల్లో కొలువుదీరిన గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజలందరికీ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ఎలాంటి విఘ్నాలు లేకుండా తమ పనులలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ పండుగను ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. ఆమెతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

## గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎర్రబెల్లి సతీష్ రావు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 2.:** గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు గణేష్ మండపాలను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు సందర్శించారు. మంగళవారం ఆయన 124వ డివిజన్‌లోని ఆల్విన్ కాలనీలో హిందూ రాష్ట్రీయ సేవా యువక్ ఆధ్వర్యంలో, ఎన్టీఆర్ నగర్‌లో సరిత మిత్ర బృందం ఆధ్వర్యంలో, శివమ్మ కాలనీలో ధన్రాజ్ ఆధ్వర్యంలో, విజయ్ నగర్ కాలనీలో శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో కలిసి అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇలాంటి ఉత్సవాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని, భక్తిభావం, సేవా కార్యక్రమాలు కలగలిపి సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తాయని అన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆనందోత్సాహాలతో ఈ పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేబుల్ సాయి, మాధవరెడ్డి, సాయి గౌడ్, సురేష్, రాజు,స్వామి, బీఆర్ఎస్ కార్యకర్తలు, ఆయా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన‘ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వర్క్‌షాప్- టూల్స్ టెక్నిక్స్’శిక్షణా కార్యక్రమం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 2 :**తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన “ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వర్క్షాప్ - టూల్స్ టెక్నిక్స్” శిక్షణా కార్యక్రమం 2025 సెప్టెంబర్ 3వ తేదీ, బుధవారం ఉదయం 10.00 గంటలకు నాంపల్లి, మీడియా అకాడమీ ఆడిటోరియంలో నిర్వహించబడుతుందని మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వర్క్షాప్లో జర్నలిజం రంగానికి సంబంధించిన ఆధునిక టూల్స్, టెక్నిక్స్, వృత్తిపరమైన నైపుణ్యాలపై నిపుణులు సవివరంగా మార్గదర్శనం చేయనున్నారు. జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాల అభివృద్ధి లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. -ఈ వర్క్ షాప్ మొదటగా హైదరాబాద్కు చెందిన జర్నలిస్టులకు నిర్వహిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలి. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న జర్నలిస్టులు మాత్రమే హాజరు కావాలి. నమోదు చేయని వారు ఈ కార్యక్రమంలో పాల్గొనరాదు. మీడియా అకాడమీ తరఫున జర్నలిస్టులకు అందజేస్తున్న ఈ శిక్షణ వర్క్షాప్లో పాల్గొని, జర్నలిజం రంగంలోని నూతన పరిజ్ఞానం పొందాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

## గార్లలో బిఆర్ఎస్ పార్టీ నిరసన

**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 2:** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పై కాంగ్రెస్ పార్టీ కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని ఆరోపిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం గార్ల లో ఆ పార్టీ కార్యకర్తలు స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమానికి చేపట్టారు. మాజీ ముఖ్యమంత్రి కే సి ఆర్ పై అభాసుపాలు చేసేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనుల విచారణకు సి బి ఐ అప్పగించేందుకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు ఖండించాలని పలువురు నాయకులు కోరారు. అనంతరం ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, పానుగంటి రాధా కృష్ణ, గార్ల మాజీ ఎంపిటిసి శీలం శెట్టి రమేష్, మురళి, ఖదీర్, శ్రీనివాస్, బాలు, పాల్గొన్నారు



## మాలలకు జరుగుతున్న అన్యాయంపై శాసనమండలిలో చర్చించాలి

### శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ కి వినతి పత్రం సమర్పించిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గోపోజు రమేష్ బాబు



హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 2 : మాల సామాజిక వర్గంతో పాటు గ్రూప్ 3లోని 26 కులాలకు ఉద్యోగాలలో ప్రమోషన్లలో న్యాయం జరిగే విధంగా రిజర్వేషన్ చట్టాన్ని సవరించి రోస్టర్ పాయింట్లు కేటాయించాలని ఉద్యోగాల్లో ప్రమోషన్లలో న్యాయం జరిగేలా ప్రస్తుతం జరుగుతున్న శాసనమండలి సమావేశంలో చర్చించాలని చర్చకు అవకాశం ఇవ్వాలని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్‌కి విజ్ఞప్తి చేయడం జరిగింది గ్రూప్ 3 లోని 26 కులాలకు రెండు శాతం రిజర్వేషన్ పెంచాలని 20 లోపు రెండు రోస్టర్ పాయింట్లు కేటాయించాలని మాలలకు జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వాన్ని ఒప్పించి మాల సామాజిక వర్గానికి న్యాయం జరిగేలా చూడాలని కోరడం జరిగింది ఎస్సీ వర్గీకరణ చేయాలని ఒక కులానికి అన్యాయం జరుగుతుందని చెప్పిన రాజకీయ పార్టీలు ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ చేయడం వలన 26 కులాలకు జరుగుతున్న అన్యాయంపై కూడా మాట్లాడాలని అన్ని కులాలకు ఎస్సీ ఎస్టీ బిసి ఓసి మైనారిటీ ఈడబ్ల్యూఎస్ అన్ని కులాలకు రోస్టర్ పాయింట్ 20 లోపు రోస్టర్ పాయింట్లు కేటాయించారని కానీ మాల సామాజిక వర్గానికి మాత్రమే 22 కేటాయించారు అది కూడా మహిళలకు సంబంధించింది అందువలన మాలలతో పాటు 26 కులాలకు ఉద్యోగాలు రావట్లేదని అలాగే ఉద్యోగస్తులకు ప్రమోషన్ రావట్లేదని కావున 20 లోపు రెండు రోస్టర్ పాయింట్లు కేటాయించాలని ఉద్యోగ అవకాశాలు ఉద్యోగులకు ప్రమోషన్లు వచ్చే విధంగా కృషి చేయాలని టిఆర్ఎస్ ఎమ్మెల్సీ తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ శ్రీ బండ ప్రకాష్ కి విజ్ఞప్తి చేయడం జరిగింది జై భీమ్

## భారీ వర్షాలతో అతలాకుతలమై ఇబ్బందులు పడుతున్న 7 జిల్లాలకు వెంటనే రూ.500 కోట్లతో స్పెషల్ ప్యాకేజీ ప్రకటించాలి

### నవభారత నిర్మాణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజేష్ బాలస్వామి




హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 2: కామారెడ్డి , మెదక్, నిర్మల్ , నిజాంబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు , రాజన్న సిరిసిల్ల. ఈ ఏడు జిల్లాలు ఏడు జిల్లాల లోని 20 నియోజకవర్గాలు వర్షం సృష్టించిన బీభత్సం వల్ల ప్రజల జీవితం అతలాకుతలమైంది. ప్రజా జీవితాన్ని మెరుగుపరచడం కొరకు అక్కడున్న పరిస్థితులను ఆ ప్రజల అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వ ఇప్పటివరకు స్పెషల్ ప్యాకేజ్ ని ఇవ్వకపోవడం అత్యంత బాధాకరమైన విషయం రోమ్ నగరం తగలబడుతుంటే రోమన్ చక్రవర్తి ఫిడెల్ వాయించినట్లు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కేరళ వెళ్లి బుక్ లాంచ్ కార్యక్రమంలో పాల్గొనడం వారికి ఈ ప్రజల పైన ఎలాంటి చిత్తశుద్ధి ఉందో స్పష్టం అవుతుంది తక్షణమే ఈ ఏడు జిల్లాలకు వర్షసహాయంగా స్పెషల్ ప్యాకేజ్ గా 500 కోట్ల రూపాయలు విడుదల చేయాలి అని చెప్పి నవభారత నిర్మాణ సమితి తరపు నుండి మేము డిమాండ్ చేస్తున్నాం. ఈ ఏడు జిల్లాలలోని 20 నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో స్పెషల్ కమిటీని ఏర్పాటు చేసి అక్కడున్న పరిస్థితుల పైన రివ్యూ చేయాలి ప్రతి ఒక్కరికి సహాయం అందేలా తగిన చర్యలు తీసుకోవాలి వారికి ఆరోగ్యం భద్రత కల్పించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం

# మున్నూరు కాపులకు మంత్రి పదవి ఇవ్వకుండా అనుమానించిన కాంగ్రెస్ సర్కార్

ఎంపీ వద్దిరాజు వాషింగ్టన్ డీసీలో జరిగిన గ్లోబల్ మున్నూరుకాపు మహాసభలో ఉత్తేజిత ప్రసంగం







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 2 :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ కల్పిస్తామని కామారెడ్డి బహిరంగ సభలో కాంగ్రెస్ ప్రకటించి, మేనిఫెస్టోలో పెట్టి, పలుమార్లు ఊదరగొట్టి, ఇప్పుడు అసెంబ్లీ సాక్షిగా మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు వద్దిరాజు రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు.పార్లమెంటులో చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో పొందుపర్చకుండా రిజర్వేషన్స్ అమలు సాధ్యం కాదని తెలిసి కూడా ఓట్లు దండుకునేందుకు కాంగ్రెస్ మభ్యపెట్టిందని ఆయన మండిపడ్డారు.గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ఆధ్వర్యాన అమెరికాలోని లీస్ బర్గ్ వద్ద మహాసభ (కన్వెన్షన్) ఏర్పాటైంది. ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ సభకు ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం రాత్రి (ఇండియా లో సోమవారం ఉదయం) మాట్లాడుతూ, కాంగ్రెస్ సర్కార్ మున్నూరుకాపుల జనాభాను ఉద్దేశపూర్వకంగా తక్కువ చేసి చూపడమే కాక మంత్రి పదవి ఇవ్వకుండా అవమానించడం బాధాకరమన్నారు.కాంగ్రెస్ నుంచి గెలిచిన ఏకైక ఎమ్మెల్యే మన మున్నూరుకాపు ముద్దుబిడ్డ ఆది శ్రీనివాస్ ను వెంటనే మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఎంపీ రవిచంద్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.మున్నూరుకాపులం సమాజానికి పెద్ద దిక్కుగా ఉంటూ కాపు కాసే వారమని, రైతుబిడ్డలమని, పదిమందికి అన్నం పెట్టే అన్నదాతలమన్నారు.మనం ఇటువంటి మంచి సభల ద్వారా మరింత సంఘటితమవుతూ ఇతర బీసీ కులాల వారితో స్నేహంగా ఉంటూ రాజ్యాధికారం వైపు పయనిద్దామని ఎంపీ రవిచంద్ర పిలుపునిచ్చారు.ఈ విషయంలో మనం పవన్ కళ్యాణ్ ను ఆదర్శంగా తీసుకుద్దామని,2019లో ఆయన పార్టీ ఓకే ఒక్క సీటు గెలిచినా కూడా నిరాశ చెందకుండా ముందుకు సాగుతూ 2024లో పోటీ చేసిన అన్ని సీట్లను జనసేన గెల్చుకున్నదన్నారు.విదేశాలలో స్థిరపడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు గత ఎన్నికల సందర్భంగా తమ తమ స్వస్థలాలకు వెళ్లి ప్రచారంలో చురుకైన పాత్ర పోషించారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.అదేవిధంగా మన తెలంగాణ బిడ్డలు వీలు చూసుకుని స్వగ్రామాలను సందర్శిస్తూ రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనాలని,ఆసక్తి ఉన్న వాళ్లు ఎన్నికల్లో పోటీ చేయాలని ఎంపీ వద్దిరాజు దిశానిర్దేశం చేశారు.మున్నూరుకాపులం ఆర్థికంగా ఎదిగేందుకు తమ పిల్లలను బాగా చదివించాలని,గుజారాతీలను ఆదర్శంగా తీసుకుని వ్యాపారవేత్తలుగా ఎదగాలని సలహానిచ్చారు.తాను 30 ఏండ్ల కిందట గాయత్రి గ్రానైట్స్ కంపెనీ స్థాపించి కష్టపడుతూ అంచెలంచెలుగా ఎదిగి 2వేల మందికి ఉద్యోగాలిచ్చానని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ఢిల్లీలోని జాతీయ పోలీస్ మెమోరియంలో నెలకొల్పిన 370 టన్నుల మ్యాన్యుమెంట్,కర్తవ్యపథ్ లో ప్రతిష్ఠించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకు బ్లాక్ గ్రానైట్ అందించానన్నారు.మాజీ మంత్రి కే.టీ.రామారావు ఐటీ రంగాన్ని గొప్పగా అభివృద్ధి చేశారని,3 నెలల కిందట డల్లాస్ నగరంలో బీఆర్ఎస్ సభ జరిగినప్పుడు ఆయనపై అభిమానంతో వేలాది మంది యువకులు హాజరైన విషయాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.అమెరికాకు వచ్చే,వచ్చిన యువతకు తలెత్తే ఇబ్బందులను పరిష్కరిస్తూ కొండంత అండగా నిలవాలని గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్,ఆప్తా, నాట్స్,ఆటా సభ్యులను ఎంపీ రవిచంద్ర కోరారు.ఇమ్మిగ్రేషన్,వీసా విషయాలలో,చిరు వ్యాపారులు,పేద విద్యార్థులకు ఇక్కడ స్థిరపడిన మీరు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఇక్కడి ప్రభుత్వ విధానాల వల్ల ఉద్యోగాలు రాక, కోల్పోయిన వారికి ఆశ్రయం కల్పించేందుకు వాషింగ్టన్,చికాగో, న్యూయార్క్, న్యూజెర్సీ,లాస్ ఏంజిల్స్ వంటి నగరాల శివార్లలో భూములు కొని భవనాలు కట్టాల్సిందిగా ఎంపీ వద్దిరాజు సూచించారు.విదేశాలలో ఇబ్బందులకు గురైన తెలంగాణ బిడ్డలకు తనతో పాటు బీఆర్ఎస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎంపీ వద్దిరాజు భరోసానిచ్చారు.దేశమంతా కూడా ఇప్పుడు బీసీ వాదం బలంగా వినిపిస్తున్నదని, మున్నూరుకాపులం ఎవరి కంటే కూడా తక్కువ కాదని,ఇతరులను కించపర్చకుండా కలుపుకుంటూపోతూ నాయకత్వం వహించాల్సి ఉందన్నారు.మున్నూరుకాపులతో పాటు బీసీలను మరింత చైతన్య పర్చేందుకు,సంఘటితం చేసేందుకు ఈ మహాసభను ఏర్పాటు చేసిన రజనీకాంత్,వెంకట్,వారి మిత్ర బృందాన్ని ఎంపీ వద్దిరాజు అభినందించారు.అమెరికాలోనే కాకుండా ఇతర దేశాలలో స్థిరపడిన మీరంతా తెలుగు రాష్ట్రాలతో పాటు ఇండియా మొత్తానికి ఉపయోగపడాలని, బహుజనుల అభ్యున్నతి కోసం సుదీర్ఘ ప్రయాణం చేయాల్సి ఉందని ఎంపీ వద్దిరాజు అన్నారు. బతుకమ్మ,దసరా, దీపావళి, సంక్రాంతి, ఉగాది పండుగలను మరిపించే విధంగా ఉల్లాసభరిత వాతావరణంలో ఈ మహాసభ జరిగిందని, రుచికరమైన మన తెలంగాణ వంటకాలతో కడుపునిండా భోజనం చేశామన్నారు.ఈ సందర్భంగా మహాసభ నిర్వాహకులు ఎంపీ రవిచంద్రను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను ప్రదానం చేశారు.అంతర్జాతీయ షూటింగ్ పోటీలలో ప్రతిభాపాటవాలు చాటుతూ సిల్వల్ మెడల్స్ గెల్చుకున్న పోలీస్ అధికారి సాధుల సారంగపాణి కూతురు మేఘన ను ఎంపీ రవిచంద్ర శాలువాతో సత్కరించి, జ్ఞాపికను ప్రదానం చేశారు.ఆహ్లాదకరమైన వాతావరణంలో రెండు రోజుల పాటు ఘనంగా జరిగిన ఈ మహాసభలో ఇండియాలోని పలు రాష్ట్రాలు,అమెరికా,కెనడా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా,ఖతర్ తదితర దేశాలలో నివసిస్తున్న వందలాది పాల్గొన్నారు.మాజీ కేంద్ర మంత్రి పల్లంరాజు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, రాయచూరు మాజీ ఎమ్మెల్యే పాపారెడ్డి, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్,ప్రముఖ సినీ గేయ రచయిత,ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్,సుంకర బాలకిషన్,చల్లా హరిశంకర్, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్,కొండా దేవయ్య,ప్రముఖ ఇంద్రజాలకులు సామల వేణు,చల్లా స్వరూపరాణి, మిరియాల రాఘవరావు, డాక్టర్ శివప్రసాద్,రాజలింగోళ్ల శృంగాద్రి కుమార్,గంగవ్వ,జయశ్రీ, తదితర ప్రముఖులు అతిథులుగా హాజరయ్యారు.ఈ మహాసభ సందర్భంగా వేసిన రంగురంగుల ముగ్గులు (రంగవల్లులు)అందరిని ఆకర్షించాయి, ఏర్పాటు చేసిన సింగీత విభావరి, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి.

# కేసీఆర్‌పై బురద జల్లడానికి కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి ఆరోపణలు




హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 2 : కేసీఆర్‌పై బురద జల్లడానికి కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి ఆరోపణలు కాళేశ్వరం ప్రాజెక్టు యొక్క కేసును సిబిఐ కి అప్పగించడాన్ని నిరసిస్తూ బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ రోడ్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కక్ష్య పూరిత రాజకీయాలను ఎండగట్టారు. ఇది కాళేశ్వరం ఇదే కదా కాళేశ్వరం రంగనాయక సాగర్ పై 100 మీటర్ల బ్యానర్ను ప్రదర్శించి టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అటు చూడు ఇటు చూడు కాళేశ్వరం నీళ్లను చూడు రేవంత్ రెడ్డి కాళేశ్వరం కట్టించినందుకు రైతులకు నీళ్ల ఇచ్చినందుకు సిబిఐ విచారణ అంటూ ఒరిత్రా రంగనాయక సాగర్ టిఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేశారు తెలంగాణ ఎమ్మెల్సీ కవిత పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు టిఆర్ఎస్ ప్రకటించింది గత కొంతకాలంగా కవిత పార్టీ వ్యవహారాల సరిగా లేకపోవడంతో పార్టీ వ్యతిరేక స్వరాన్ని వినిపిస్తున్న నేపథ్యంలో ఈ చీర తీసుకున్నారు నిన్న ఏకంగా హరీష్ రావు పై అవినీతి ఆరోపణ చేశారు కాళేశ్వరం ప్రాజెక్టు హరీష్ ,సంతోష్ రావులు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు

# గణేష్ మండపాల వద్ద పూజలు నిర్వహించిన కార్పొరేటర్ రోజాదేవి రంగారావు దంపతులు

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 2:** శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు దంపతులు డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను బుధవారం సందర్శించారు. స్థానిక ప్రజలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె కనకదుర్గమ్మ గుడి, కమల ప్రసన్న నగర్ యూత్ అసోసియేషన్, ఆల్విన్ కాలనీ ఫేస్ 1లో టీం మహదేవ్, పీజేఆర్ ఫంక్షన్ హాల్ దగ్గర వరహి యూత్ అసోసియేషన్, వెంకటేశ్వర్ నగర్ ఆంజనేయ స్వామి గుడి ఎదురుగా ఉన్న 35 బ్లాకులలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. కార్పొరేటర్ రోజాదేవి స్థానిక యువకులతో, కమిటీ సభ్యులతో కలిసి పూజలు చేసి, వినాయకుడి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రతీ ఏటా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని, యువకులు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల సామాజిక స్ఫూర్తి పెరుగుతుందని అన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతియుతంగా ఉండాలని, ఏ విఘ్నాలు లేకుండా తమ పనులలో విజయం సాధించాలని కోరుకుంటున్నానని తెలిపారు





# బ్యాడ్మింటన్ కేవలం ఆట కాదు, జీవిత పాఠం

- సవాళ్లను ఎదుర్కొనేలా స్ఫూర్తిని నింపే ఉత్తమ గురువు
- గ్లోబల్ స్పోర్ట్స్ హబ్‌గా తెలంగాణ
- "యోనెక్స్-సన్ రైజ్ 79వ సౌత్ జోన్ ఇంటర్ స్టేట్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ - 2025" ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు









**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 2 :** బ్యాడ్మింటన్ కేవలం ఒక ఆట మాత్రమే కాదని, జీవితానికి ఎన్నో పాఠాలను నేర్పే ఉత్తమ గురువు అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (బీఏటీ) అధ్యక్షుడు శ్రీధర్ బాబు అన్నారు. రంగారెడ్డి జిల్లా కన్హా శాంతివనంలోని హార్ట్‌ఫుల్‌నెస్ గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో బీఏటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "యోనెక్స్ - సన్ రైజ్ 79వ సౌత్ జోన్ ఇంటర్ స్టేట్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ - 2025" ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. కోర్టులో పడిన ప్రతిసారీ లేచి నిలబడే షటిల్ జీవితంలో మనకు ఎదురయ్యే సవాళ్లను అధిగమించడానికి మనకు గొప్ప స్ఫూర్తినిస్తుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ప్రకాష్ పదుకొనె, పుల్లెల గోపీచంద్, పీవీ సింధు, సైనా నెహ్వాల్, సాత్విక్, చిరాగ్, శ్రీకాంత్ వంటి దిగ్గజ క్రీడాకారులు బ్యాడ్మింటన్లో మన దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటారని కొనియాడారు. అలాంటి గొప్ప క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని కేవలం పాయింట్ల కోసం మాత్రమే కాకుండా, దేశం కోసం ఆడాలని యువ క్రీడాకారులకు సూచించారు. మీ క్రమశిక్షణే అసలైన కోచ్ అని, నిరంతర పరిశ్రమే అసలైన స్పాన్సర్ అని, ఆత్మ విశ్వాసం, గెలవాలనే పట్టుదలే మీ అసలైన బలం అని వారికి మార్గ నిర్దేశం చేశారు. తెలంగాణను గ్లోబల్ స్పోర్ట్స్ హబ్ గా మార్చేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. అత్యుత్తమ క్రీడాకారులుగా ఎదిగేందుకు అవసరమైన అన్ని రకాల ప్రపంచ స్థాయి సౌకర్యాలను రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే కె.శంకరయ్య, టీయూఎఫ్ఐడీసీ ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, బీఏటీ ప్రధాన కార్యదర్శి, బ్యాడ్మింటన్ నేషనల్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి రాష్ట్రానికి వైఎస్సార్ శాశ్వత జ్ఞాపకం

- కేపీహెచ్‌బీ కాలనీలోని రమ్య గ్రౌండ్స్ వద్ద ఘనంగా నివాళులర్పించిన వైఎస్సార్‌సీపీ నేతలు
- వైయస్సార్ ఆరంభించిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో శాశ్వత జ్ఞాపక చిహ్నాలుగా నిలిచిపోయాయి





**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 2:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజ శేఖర రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకుని కేపీహెచ్‌బీ కాలనీలోని రమ్య గ్రౌండ్స్ వద్ద ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై వైఎస్సార్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గాలి రెడ్డి, వైఎస్సార్‌సీపీ ఇంటెలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీఎస్ రెడ్డి, జీఎల్ఎన్ రెడ్డి, శేషు రెడ్డి, నాగిరెడ్డి, సుబ్బారెడ్డి, తులసి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆర్వీ, మల్లి, వెంకటరామిరెడ్డి, రవి, శ్రీను, శేఖర్, హనుమరెడ్డి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో వైఎస్సార్ పేరు స్వర్ణాక్షరాలతో లిఖించబడిందని అన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన ప్రజలకు అందించిన చిరస్మరణీయమైన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, రైతు సంక్షేమ పథకాలు వంటి అనేక విప్లవాత్మక కార్యక్రమాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. సమాజంలోని అట్టడుగు వర్గాలకు అండగా నిలిచి, అభివృద్ధి, సంక్షేమం అనే ద్వంద్వక్రాన్ని సమాంతరంగా నడిపించగల మహానాయకుడని ప్రశంసించారు. వైఎస్సార్ లాంటి నాయకులు అరుదన్నారు. ఆయన లేని లోటు ఎప్పటికీ తీర్చలేనిదన్నారు. కానీ ఆయన ఆరంభించిన సంక్షేమ పథకాలే ప్రజల గుండెల్లో శాశ్వత జ్ఞాపక చిహ్నాలుగా నిలిచిపోతాయని పేర్కొన్నారు

# పేద ప్రజల సంక్షేమ ప్రదాత వైయస్సార్

**చింతకాని, నవభూమి, సెప్టెంబర్ 2:** పేద ప్రజల సంక్షేమ ప్రదాత వైయస్సార్ అని పందిళ్లపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు ఇనుకుర్తి అనంతరెడ్డి, దేవరపల్లి రవికుమార్ రెడ్డి లు కొనియాడారు. మంగళవారం మండల పరిధిలోని పందిళ్లపల్లి గ్రామంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనంతరెడ్డి, రవి కుమార్ రెడ్డిలు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసి ఆరోగ్య ప్రదాతగా రాష్ట్ర ప్రజల గుండెల్లో నిలిచిన మహోన్నతమైన వ్యక్తి వైఎస్సార్ అని కీర్తించారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద ప్రజలందరికీ ఆరోగ్య భరోసా కల్పించి ప్రతి పేదవాడి గుండెల్లో వైయస్సార్ నిలిచిపోయారని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు. రాష్ట్ర రాజకీయాలలో జరగని ముద్ర వేసిన వైయస్సార్ నేటికీ ప్రజల గుండెల్లో ఉన్నారంటే ఆయన అందించిన సుపరిపాలనే మరణమని, రాజకీయాలలో నిస్వార్థ రాజకీయ మహా నాయకుడు అని స్మరించుకున్నారు.

# కెపిహెచ్బి కాలనీలో గణేష్ మండపాల వద్ద కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక పూజలు





**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 2 :** కేపీహెచ్‌బీ కాలనీలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ్మినేని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేకల మైఖేల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం కరుణాకర్ నాయుడు, ఫణింద్ర కుమార్, రాజేష్ గౌడ్, బడుగు అప్పారావుతో పాటు మహిళా నాయకురాళ్లు రేష్మ, దారాలవనజ, వాణి, సరోజ పాల్గొన్నారు. పూజల అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# గణనాథులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన దుండిగల్ మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 2:(నవభూమి ప్రతినిధి)** వినాయక చవితి ఉత్సవాల భాగంగా ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్, చర్చ్ గాగిల్లాపూర్, బౌరంపేట్ గ్రామాలలో వివిధ అసోసియేషన్ సభ్యులు వారు ఏర్పాటు చేసిన గణనాథులని దర్శించుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ గారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నారు. భక్తిశ్రద్ధలతో వినాయకనిమజ్జనాలుజరుపుకోవాలని యువతకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు మాదాసు వెంకటేష్, అర్కల అనంతస్వామి ముదిరాజ్, సుధాకర్ రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ షామీర్పేట్ రంగయ్య, ఎక్స్ ఉప సర్పంచ్ కుంట్ల అమర్నాథ్, వార్డు ప్రెసిడెంట్లు గండిగూడెం రమేష్, ఉప్పరి లక్ష్మణ్, శ్రీధర్, మాజీ వార్డు సభ్యులు బాలకృష్ణ, సీనియర్ నాయకులు రంజిత్ రెడ్డి, మాదాస్ నవీన్, శామీర్పేట్ ప్రకాష్, స్థానిక నాయకులు, అసోసియేషన్ సభ్యుల, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న కుట్రలకు నిరసనగా రాస్తారోకో,ధర్నా

- కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు
- సిఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు





**మేడ్చల్ - సెప్టెంబర్ 2:(నవభూమి ప్రతినిధి)** ఘట్కేసర్ మున్సిపాలిటీ లోని అంబేద్కర్ చౌరస్తాలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి ఆదేశానుసారం కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న కుట్రలకు కక్ష సాధింపు చర్యలకు నిరసనగా ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘట్కేసర్ పోచారం ఘట్కేసర్ మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యవసాయం చేసుకునే ప్రతి రైతు కు ఎకరాకు నీళ్లు అందించిన ఘనత ఒక కేసీఆర్ తోని సాధ్యమైంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ విచారణ ఆదేశించడం దురదృష్టకరమని. తెలంగాణకు నీటి ప్రధాత ఎవరంటే కేసీఆర్ అని ప్రతి ఒక్కరి నోట ఉండే మాట కేసీఆర్ అని అలాంటి వ్యక్తిపై కక్షగట్టి కాంగ్రెస్ పార్టీ చేస్తున్నా అరాచకలను ప్రజలు ఎవరు నమ్మరని తగిన సమయంలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. చివరికి కెసిఆర్కుటుంబంలో కలహాలు సృష్టించడానికి నీచ బుద్ధిని కాంగ్రెస్ చేస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నిరసనలు తెలిపిన బి ఆర్ఎస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి పోచారం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ రెడ్యా నాయక్ . సహకార బ్యాంకు మాజీ చైర్మన్లు సారా శ్రీనివాస్ గౌడ్ .డొంకిని బిక్షపతి గౌడ్ . సహకార బ్యాంకు డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి ఘట్కేసర్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమేష్ మాజీ ఎంపిటిసి మేకల నర్సింగరావు . మాజీ కౌన్సిలర్లు షేక్ జహంగీర్ చందుపట్ల వెంకటరెడ్డి బేతాళనర్సింగ్రావు బండారి ఆంజనేయులు గౌడ్ జగన్మోహన్ రెడ్డి. కొమ్మిడి అనురాధ రాఘవరెడ్డి మాజీ సర్పంచులు శివ కొంతం వెంకట్ రెడ్డి . మాజీ ప్రజాప్రతినిధులు. మహిళ నాయకులు. క్రియాశీలక నాయకులు. కార్యకర్తలు. ఉద్యమకారులు అభిమానులు. తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ ప్రజల గుండెల్లో చేరగని ముద్ర

**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 2:(నవభూమి ప్రతినిధి)** దివంగత మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఘట్కేసర్ మున్సిపల్ అంకుశపూర్ లో ఏర్పాటు చేసిన వర్ధంతి వేడుకలో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాలు యాదవ్ ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ డా రాజశేఖర్ రెడ్డిగా నిరుపేదలకు సేవ చేసిన వైద్యుడిగానే కాదు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా జనం చేత నీరాజనం అందుకున్న నాయకుడిగా ఉమ్మడి రాష్ట్రంలో అన్ని ప్రాంతాల ప్రజల మదిలో చెరగని ముద్ర వేసుకున్న పవర్‌ఫుల్ మాస్ లీడర్ ఆయన. రాజన్న పేరులోనే కాదు మ్యానరిజంలోనూ రాజసం ఉట్టిపడుతుంది. ఆయన చిరు నవ్వులో ఆప్యాయత, ఆత్మీయత ఊగిసలాడుతుంది. తెలుగోడి తెగువకు నిలువుటద్దంలా తెల్లటి పంచెకట్టు, నిండైన ఆహార్యం, అన్నివేళలా ఆకట్టుకునే చిరుదరహాసం. మడమతిప్పని గుణం.ఎవరికైనా ఎదురెళ్లే మొండి ధైర్యం..సాయం కోరి వచ్చిన వారికి అండగా నిలిచే తత్వం అభాగ్యులను అక్కున చేర్చుకుని అభిమానించే స్వరం.. ఇవి రాజన్న పేరు గుర్తుకొస్తే.. కళ్లముందు కదలాడే రూపం వెనుకున్న జ్ఞాపకాలు. పాద యాత్ర పేరుతో జనంలోకి వెళ్లి.. అదే జనంలోంచి వచ్చిన మాస్ లీడర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి నేడు. వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా ఆ జననేతకు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుగురి మాచెందర్ రెడ్డి సీనియర్ నాయకులు మాధవ రెడ్డి , కొంతం అంజిరెడ్డి ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్, డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు యాదవ్, మాజీ సర్పంచ్ వెంకటేష్ ముదిరాజ్ మాజీ బ్యాంక్ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్, డొంకని శంకర్ గౌడ్, కృష్ణ గౌడ్ , మీసాలా సుధాకర్ వెంకటనారాయణ, రహీం మాజీ ఆలయం ధర్మకర్త మెరుగు నరేష్, సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ సెల్ ప్రధాన కార్యదర్శి మేకల సునీల్ నాయకులు సుధాకర్ రెడ్డి, కాయుమ్,రమేష్, వేమన రెడ్డి జంగయ్య కడుపొల్ల రాజు, సత్తి రెడ్డి సదీప్ నర్సింగ్ రావు శ్యాం రావు, సాయి యాదవ్ పాల్గొన్నారు



# వైఎస్సార్ ఆశయసాధనకై ప్రతి ఒక్కరు పనిచేయాలి

**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 2:(నవభూమి ప్రతినిధి)** ఘట్కేసర్ మున్సిపల్ లోనిడా. అంబేద్కర్ విగ్రహం ఎదురుగా,కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఈరోజుఉమ్మడి ఆంధ్రప్రదేశ్,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఈరోజువవైస్ చిత్ర పటానికి ఘన నివాళి అర్పించిన ఘట్కేసర్ సహకార బ్యాంకు చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డిఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్బి బ్లాక్ అధ్యక్షులు లివేముల మహేష్ గౌడ్ ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బాసాని యాదగిరి యాదవ్ గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ సభ్యులు మచ్చెందర్ రెడ్డి మత్స్య శాఖ జిల్లా డైరెక్టర్మేడబోయిన వెంకటేష్ ముదిరాజ్మాజీ కౌన్సిలర్ కడపోల్ల మల్లేష్,డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్, రైతు సమన్వయ కమిటీ మాజీ మండల అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క సుధాకర్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు బొక్క ప్రభాకర్ రెడ్డి,రహీం,మీసాల సుధాకర్ రావు, బర్ల దేవేందర్ ముదిరాజ్,విబి వెంకట్ నారాయణ ముదిరాజ్,నరసింహా డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి,సెల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి మేకల సునీల్ కుమార్,సేవాదళ్ అధ్యక్షులు రాజ రత్నం, యూత్ ప్రధాన



కార్యదర్శి అఫ్ఫు, మైనారిటీ సెల్ సీనియర్ నాయకులు ఖయ్యూం భాయ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుకట్కూరి నర్సింగ్ రావు,బొక్క సత్తి రెడ్డి,కీసర గుట్ట దేవాలయ మాజీ డైరెక్టర్ మెరుగు నరేష్ గౌడ్,నాయకులు కడపోల్ల రాజు, శ్యాం,యతం సాయి యాదవ్,బి నర్సింగ్ రావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. బర్ల రాధాకృష్ణ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శిఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

## పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలో పాల్గొన్న బిజెపి నాయకులు, కార్పొరేటర్ రావుల శేషగిరి







**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 2:(నవభూమి ప్రతినిధి)** పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుక బాలాజీ లేఅవుట్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసే కార్యక్రమంబిజెపినాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి చేతులు మీదుగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని నలిని కృష్ణఆధ్వర్యంలో, కాపు వెల్ఫేర్ అసోసియేషన్ గాజులరామారం సర్కిల్ సంయుక్తంగా నిర్వహించింది. బంగారయ్య , లోవకుమార్ బిజెపి పార్టీ డివిజన్ ఇన్‌చార్జ్ సాయి నాథ్ , కాపు వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రవికాంత్ , కమిటీ సభ్యులు సత్య , పులి కుమార్ , వీరబాబు యువజన అధ్యక్షుడు పాలవలస రవికుమార్ , గడ్డమీది భరత్ రామారావు మరియు మరెంతో మంది పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవర్ స్టార్ అభిమానులు ప్రజలందరికీ విందు భోజనం ఏర్పాటు చేయబడింది.

## గణపయ్యకు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి నాయకులు భరత్ సింహారెడ్డి



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 2:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మా నగర్ పేస్-1, శ్రీ రామ్ నగర్ కాలనీ లలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాదుడిని దర్శించుకొని తదుపరి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ ,బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి 131 కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కట్ట కుమార్. న్యూ ప్రశాంత్ నగర్కుత్బుల్లాపూర్ గ్రామం, భగత్ సింగ్ నగర్ సూరారం శివాలయ నగర్ లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాదుడిని దర్శించుకొని తదుపరి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి

## లింగగూడెం పంచాయతీలో వీధి లైట్లు లేవు

**గుండాల సెప్టెంబర్ 2 నవభూమి:** గుండాల మండల పరిధిలోని లింగగూడెం గ్రామపంచాయతీ కొన్ని రోజులుగా వీధి లైట్లు వెలగడం లేదు. దాంతో సాయంత్రం పూట ప్రజలు బయటకు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి వచ్చింది. వానా కాలం కావడంతో సాయంత్రం వేళ పాములు, తేళ్లు లాంటి విష పురుగులు బయటికి వస్తున్నాయి. రాత్రి సమయంలో వీధి దీపాలు కూడా వెలగకపోవడంతో ఇండ్ల నుండి బయటకు వెళ్లాలంటే గ్రామ ప్రజలు జంకుతున్నారు.

# వైయస్ ఆలోచనలు, కాంగ్రెస్ భావజాలాన్ని అమలు చేస్తున్నాం

- ఉచిత కరెంటు పేటెంట్ హక్కులు వైఎస్సార్‌వే
- వైయస్సార్ స్మారక అవార్డుల పంపిణీ కార్యక్రమంలో
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు






**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 2 :** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆలోచనలను, కాంగ్రెస్ బావ జాలాన్ని రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తూ ముందుకు పోతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం సాయంత్రం హైదరాబాదులోని ఓ ప్రైవేట్ హోటల్లో ఏర్పాటు చేసిన వైయస్ స్మారక అవార్డుల కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. వైయస్ చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోతున్నామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 10 లక్షల కు పెంచాం, అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశాం, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతు భరోసా కింద అన్నదాతల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర అందించడమే కాకుండా సన్నధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల చొప్పున బోనస్ అందిస్తున్నామని వివరించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి నడివే వేసవిని లెక్క చేయకుండా తన సుదీర్ఘ పాదయాత్రలో రాష్ట్రంలోని తాడిత, పీడితులు, రైతుల సమస్యలను తెలుసుకుని అవగాహన చేసుకున్నారు, ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మొదటి రోజే మొదటి సంతకం ఉచిత విద్యుత్ పై చేశారని వివరించారు. భారతదేశంలో ఎవరైనా ఉచిత విద్యుత్తు అందజేస్తున్నారు అంటే అది వైయస్ రాజశేఖర్ రెడ్డి పేటెంట్ అన్నారు. వైఎస్ పిసిసి అధ్యక్షుడిగా, సీఎల్పీ నేతగా, ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారితో కలిసి పనిచేసే అవకాశం తనకు దక్కిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. 2007లో మొదటిసారి ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల నుంచి శాసన పరిషత్ కు తాను ఎంపిక అయ్యేందుకు దివంగత నేత వైయస్ ప్రత్యేక చొరవ తీసుకోవడం మూలంగా గెలిచి వచ్చానని వివరించారు. 2009 లో శాసనసభలో ప్రవేశించే నాటికి చట్టసభల్లో ప్రజా అవసరాల గురించి ఏ రకంగా మాట్లాడాలి, ఎట్లా భాగం పంచుకోవాలో వైయస్ నుంచి స్పష్టంగా నేర్చుకున్నాను అని తెలిపారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే అనంతపురంలో సోనియా గాంధీని పిలిచి రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. రైతు ఆత్మహత్యలకు పంట పెట్టుబడి ఒకటే కారణం కాదు, పెరిగిన విద్య, వైద్యం ఖర్చులు కారణమని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గుర్తించి రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించారని తెలిపారు. పెట్టుబడి భారాన్ని తగ్గించేందుకు ఉచిత కరెంటు, సకాలంలో వ్యవసాయ రుణాలు అందిస్తూ రైతు కుటుంబాలపై విద్యాబారం తగ్గించేందుకు ఫీజు రియంబర్స్మెంట్, వైద్యభారం తగ్గించేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలు తీసుకువచ్చారని రైతు కుటుంబాలను కాపాడారని అన్నారు. పాలన అంటే ఎలా ఉండాలి, ప్రభుత్వం అంటే ఎలా ఉండాలో చూపించిన మహానేత వైయస్, వారి భావాలు ఆలోచనలను ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత వారి మిత్రులుగా అందరిపై ఉందని తెలిపారు. మిత్రుడుగా కెవిపి రామచంద్ర రావు ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ స్మార్క్ అవార్డుల పంపిణీ కార్యక్రమం అభినందనీయం, వైయస్, కెవిపి ఒకరికి మరొకరు మంచి మిత్రులుగా దొరకడం అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. కెవిపి మనవళ్లు 25 లక్షల నగదు బహుమతిని వైయస్ స్మారక అవార్డుల పేరిట ఇవ్వడం అభినందనీయం, ఇంత పెద్ద మొత్తంలో నగదు బహుమతి ఇవ్వడం ఇదే ప్రథమం అని తాను భావిస్తున్నట్టు తెలిపారు. భవిష్యత్తులో కూడా వారి ఆలోచనలను ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం వైయస్ మిత్రులు చేయాలని కోరారు. కేవలం వైయస్ జయంతి వర్ధంతులే కాకుండా వారు చేసిన పనులకు గుర్తింపుగా వైయస్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి, స్మారక అవార్డు ఇవ్వాలని 76వ జయంతి సందర్భంగా నిర్ణయం తీసుకొని వైయస్ కు అత్యంత ప్రీతి పాత్రమైన వ్యవసాయ రంగంలో 76వ వర్ధంతి సందర్భంగా అవార్డులు ఇవ్వడం అభినందించదగిన విషయం అన్నారు. రైతులు వారి శ్రమ, వారి ఇబ్బందుల పరిష్కారానికి జీరో బడ్జెట్ తో సేంద్రియ వ్యవసాయం ద్వారా దేశానికే కాదు ప్రపంచానికే సందేశం ఇస్తున్న పాలేకర్ సేవలు అభినందనీయం అన్నారు.

# గాగిల్లాపూర్ ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్ పార్క్ వెంచర్‌లో భవన నిర్మాణ కార్మికుడు మృతి

**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 2:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి చర్చిగాగిలాపూర్ లో నిన్న మొన్న ప్రణీత్ కన్స్ట్రక్షన్ ప్రభుత్వ భూమిలో ఎఫ్టీఎల్‌లో విల్లాల నిర్మాణం గురించి వచ్చిన కథనాలు అందరికీ తెలిసిందే. ఈరోజు అదే వెంచర్లో ఒక బెంగాల్ మంగ్దా వాసి బాపన్ దాస్ (23) వ్యక్తి మరణించాడు అని గుట్టు చప్పుడు కాకుండా దహన సంస్కారాలు చేస్తున్నారని తెలిసింది వెంటనే దుండిగల్ పోలీస్ వారికి సమాచారం ఇచ్చిన బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కనీస వసతులు లేకుండా సుమారు 400 మంది కార్మికులు పనిచేస్తున్నారు వారికి ఎలాంటి వసతులు లేవు డాక్టర్ల పర్యవేక్షణలేదు ఇచ్చే జీతం పిల్లల కుటుంబ పోషణకే సరిపోవడం లేదు అని కార్మికులు వాపోతున్నారు మరణించిన వ్యక్తి వారం రోజులుగా తీవ్ర అనారోగ్య సమస్యతో బాధ పడుతున్నా డాక్టర్ పర్యవేక్షణ లేదు దవాఖాన కు చూపించే వాడు లేక చేతిలో డబ్బులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు పట్టించుకునే వాడు లేక తీవ్ర అనారోగ్యంతో మరనించడం జరిగింది. కేవలం కార్మికుల నుండి శ్రమ దోపిడీ తప్ప వారికి



కనీస వసతులు కల్పించే బాధ్యత ప్రణీత్ సంస్థది కాదా బాధిత కుటుంబానికి కనీసం 30 లక్షలు పరిహారం ఇవ్వాలని కార్మీక చట్టం ప్రకారం నడుచుకోని ప్రణీత్ సంస్థమీద కేసు నమోదు చేయాలని పోలీస్ వారిని కోరుతూ ఎఫ్టిఎల్, బఫర్, ప్రభుత్వ భూమిలో నిర్మించిన విల్లాల వెంటనే తొలగించి ప్రభుత్వ ఆస్తులు కాపాడాలని దుండిగల్ మున్సిపల్ బీజేపీ తరపున డిమాండ్ జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి విగ్నేశ్వర్ చారి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి డి సీతారాంరెడ్డి వెంకటేష్ నాయక్

# అథ్లెటిక్స్‌లో సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



మేడ్చల్-, సెప్టెంబర్ 2:( నవభూమి ప్రతినిధి) తెలంగాణ స్టేట్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ 11 వ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు మహబూబ్‌నగర్ జిల్లా పాలమూరు యూనివర్సిటీలో జరిగాయి. ఈ పోటీల్లో గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని మైసమ్మ గూడా లోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి కళాశాలకు గౌరవం తెచ్చిపెట్టారు. సి ఎస్ సి విద్యార్థిని వరలక్ష్మి 5 కిలోమీటర్ల పరుగులో బంగారు పతకం, 3 కిలోమీటర్ల పరుగులో వెండి పతకం సాధించి జాతీయ స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారు. సిఎస్ సి మూడవ సంవత్సరం చదువుతున్న ఉపేంద్ర షాట్‌పుట్ విభాగంలో వెండి పతకం సాధించారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి టి.వి. రెడ్డి, డైరెక్టర్లు సరోజా రెడ్డి, అనురాగ్ రెడ్డి , ప్రిన్సిపాల్ డా. చంద్రశేఖర్ రెడ్డి పీఆర్‌వో రవి సుధాకర్ శారీరక విద్యాశాఖాధిపతి డా. కె.వెంకటనారాయణ ఫిజికల్ డైరెక్టర్లు విజేతలను అభినందించారు. విద్యార్థుల క్రీడా ప్రతిభను ప్రోత్సహించడంలో కళాశాల ఎల్లప్పుడూ ముందుంటుందని, విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించడం కళాశాల గర్వకారణమని తెలిపారు

# వైఎస్సార్‌కు నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పి. నాగిరెడ్డి



కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 2 : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి 16వ వర్ధంతిని పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గంలో పలుచోట్ల నివాళులు అర్పించారు. భరత్ నగర్ కాలనీలో వైఎస్సార్ అభిమాని దేవిరెడ్డి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్ అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి మాట్లాడుతూ... వై.ఎస్.ఆర్. లేని లోటు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఇప్పటికీ ఎంతో మేలు చేస్తున్నాయని ఆయన కొనియాడారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# రైతులకు యూరియా కొరత నివారణలో పాలకులు విఫలం

గార్ల, నవభూమి, సెప్టెంబర్ 2: వ్యవసాయ రంగానికి సరిపడా యూరియాను అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని న్యూడెమోక్రసీ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు ఆరోపించారు.

అఖిల భారత రైతుకూలీ సంఘం గార్ల మండల కమిటీ సమావేశం స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా కొరత వల్ల రైతాంగం తీవ్ర ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కట్టల కోసం రైతులు పక్షుల్లాగా ఎదురుచూస్తూ చెప్పులు, ఇటికలు లైన్ లో పెడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అనేక మండలాల్లో ఇదే పరిస్థితి ఉందని, ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రైతులకు సరిపడా యూరియాను అందించాలని డిమాండ్ చేశారు .లేనియెడల రైతాంగ ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని వారు హెచ్చరించారు

# వినాయకుని శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేక్

## ■ గణపతియ్యను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే







కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 2:(నవభూమిప్రతినిధి) అపురూపకాలనీలో వినాయక శోభాయాత్ర..ముఖ్య అతిథిగా హాజరై లంబోదరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గణపయ్య నిమజ్జనం అనేది ముగింపు కాదు, ఇది కొత్త ఆరంభానికి సంకేతం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీ లోని పలు గణేష్ నవరాత్రి మండపం నిర్వాహకుల ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... హైదరాబాద్ నగరంలో యువత అంతా ఐక్యంగా ఉండి ఘనంగా నిర్వహించే పండుగ వినాయక నవరాత్రి వేడుకలని, గణపయ్య నిమజ్జనం అనేది ముగింపు కాదని కొత్త ఆరంభానికిసంకేతమన్నారు.టీమ్ వినాయక" ఆధ్వర్యంలో.టీమ్ వినాయక ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక శోభాయాత్ర కార్యమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆ గజానానుడికి మహా హారతితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీమ్ వినాయక అసోసియేషన్ సభ్యులు శ్రావణ్ యాదవ్, వెంకట్ సాయి అలియాస్ బాలాజీ, పవన్ కుమార్, రాహుల్ కుమార్ యాదవ్, ప్రీతం రెడ్డి, కొండల్ రెడ్డి లు సురేష్ కమిటీ సభ్యులు పాల్గొనగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గారిని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఏకదంత యూత్" ఆధ్వర్యంలో.ఏకదంత యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ శోభాయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ఆ ఏకదంతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈపూజాకార్యక్రమంలో నిర్వాహకులు దిలీప్ సింగ్, లక్ష్మీప్రసాద్ రెడ్డి, రాహుల్, మహేష్ మరియు కమిటీ సభ్యులు పాల్గొనగా ముఖ్య అతిథులను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జి.హేమలతా సురేష్ రెడ్డి, ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, అపురూప కాలనీ అధ్యక్షులు తిప్పా రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమణ, నాయకులు శేషాచారి, భాస్కర్ రెడ్డి, హరిబాబు యాదవ్, అనిల్, గణేష్, చింతా యాదవ్, బిఆర్ఎస్వి నాయకులు గుణేష్, అపురూప ఎస్.ఆర్.నాయక్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు కేసు సిబిఐకి అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ రాస్తారోకో

## ■ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు



మేడ్చల్ - సెప్టెంబర్2 :(నవభూమి ప్రతినిధి ) కాళేశ్వరం ప్రాజెక్టు కేసును సిబిఐ కి అప్పగించడానికి నిరసిస్తూ మేడ్చల్ లో బిఆర్ఎస్ నేతలు కదం తొక్కారు. ఎన్ హెచ్ 44 జాతీయ రహదారిపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. రేవంత్ రెడ్డి డౌన్ డౌన్, వద్దురా నాయనా కాంగ్రెస్ పాలన, అంటూ నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. దీంతో వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి తెలంగాణ తెచ్చిన కేసీఆర్ పై సిబిఐ విచారణ చేపట్టడమా అంటూ దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కడితే ప్రాజెక్టును అభివృద్ధి చేయడం మరిచి అవకతవకలు జరిగాయి అని ఆరోపించడం తగదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును సిబిఐకి అప్పగించడం ఇది కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం అని మండిపడ్డారు. కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్న అభివృద్ధిపై దృష్టి సారించకుండా నిరంతరం కెసిఆర్,కేటీఆర్ లను తిట్టడానికి సరిపోయిందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకాకనే కెసిఆర్, కేటీఆర్ ల పై విమర్శలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. కెసిఆర్ పై ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని కేసులు పెట్టిన కడిగిన ముత్యంలా బయటకు వస్తారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసును సిబిఐ కి అప్పగించడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం అని మండిపడ్డారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కెసిఆర్ జపం మాని రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద యాదవ్, మేడ్చల్ దబిల్పూర్ సొసైటీల చైర్మన్లు రణదీప్ రెడ్డి, సురేష్ రెడ్డి పార్టీ నాయకులు రాజమల్లారెడ్డి మద్దుల శ్రీనివాస్ రెడ్డి జగన్ రెడ్డి, మెట్టు శ్రీనివాస్ రెడ్డి హరిత్ రెడ్డి సందీప్ గౌడ్,సంజీవ, సుదర్శన్ మాజీ సర్పంచులు మాజీ కౌన్సిలర్లు, మాజీ కో ఆప్షన్ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామగ్రామాన హెల్త్ క్యాంపులు నిర్వహించాలి

గుండాల సెప్టెంబర్ 2 నవభూమి: గుండాల మండల కేంద్రంలో సోమవారం జరిగిన ప్రగతిశీల యువజన సంఘం. (పి వై ఎల్) మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రగతి విద్యాలయం లో పూసె శ్రావణ్ అధ్యక్షతన విలేకర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పూనెం మంగయ్య మాట్లాడుతూ గుండాల మండలంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఉద్యోగ భృతి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఇప్పుడున్న కాంగ్రెస్ గవర్నమెంట్ 18 నెలలు గడుస్తున్నా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఇవ్వకపోగా గల్లీకో మందు షాపులు, అట్లాగే స్కూల్లో ఎదుట మత్తు పదార్థాలు అందనంత ఎత్తుకు ఎదిగి పోవడం వల్ల నిరుద్యోగులు యువతకు మత్తు పాణ్యాలు ప్రేరేపిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను మెడలు వంచాలంటే యువత రాజకీయాల్లోకి రావాలని ప్రగతిశీల యువజన సంఘం పిలుపునిస్తున్నాం.

# విద్యార్థులు విద్యతో పాటు, క్రీడలో రాణించాలి





కుత్బుల్లాపూర్ – సెప్టెంబర్ 02 (నవభూమి ప్రతినిధి) రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందా నగర్‌లో గల, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మేనేజ్మెంట్ వారు, పాఠశాల విద్యార్థులకు హెచ్ఎంటి కాలనీలో స్పోర్ట్స్ మీట్ నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధయక్షులు కె.యం.ప్రతాప్ విచ్చేసి,క్రీడలను ప్రారంభించారు. నిర్వహించిన క్రీడలు కోకో, కబడి, 100 మీటర్స్ స్ప్రింట్, రిలే రేస్,తదితర క్రీడలు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు, క్రీడలలో కూడా రాణించాలన్నారు,భవిష్యత్తులో క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మేనేజ్మెంట్ వారు,ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత, ఉపాధ్యాయురాలు స్వర్ణ, ఫిజికల్ ట్రైనింగ్ ఉపాధ్యాయులు కిరణ్ సాగర్, స్నేహ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్ – సెప్టెంబర్ 2:(నవభూమి ప్రతినిధి) గత కొద్దిరోజులుగా బిఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తూ ఎమ్మెల్సీ కవిత చేసే పనుల వలన పార్టీకి నష్టం జరుగుతుందని గుర్తించి, పార్టీకి నష్టం కలిగించే వ్యక్తి ఎవరినైనా ఉపేక్షించేది లేదని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. బీఆర్ఎస్ అంటే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ, 60 లక్షల మంది సైనికులు, నాయకులు, కార్యకర్తలు ఉన్న సైన్యం. కేసీఆర్ గతంలోనే చెప్పారు తప్పు చేస్తేకుటుంబసభ్యులనైనాసహించమని చెప్పారు. కన్నకూతురు కంటే కూడా కష్టం లో పార్టీకి అండగా ఉన్న కార్యకర్తల భవిష్యత్తు ముఖ్యమని తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయం. పార్టీ కంటే ఎవరు పెద్ద వారు కాదనే విషయం ఈ నిర్ణయంతో స్పష్టమైంది. ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డారు, ఈరోజు పార్టీ కోసం కన్న బిడ్డను కూడా వదులుకున్న గొప్ప నాయకుడు కేసీఆర్ అభివర్ణించారు.

# 43% బీసీ రిజర్వేషన్లకై పోరాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

చింతకాని, నవభూమి, సెప్టెంబర్ 2: బీసీలకు 43% రిజర్వేషన్లకు అంకితభావంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు చట్టు వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రం చింతకానిలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 43% రిజర్వేషన్లు అమలు చేసేందుకై పోరాడుతున్నదని స్పష్టం చేశారు.

# రూ. 500 కోట్లతో మహబూబ్ సాగర్ సుందరీకరణ

- టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి
- త్వరలో సీఎం రేవంత్ రెడ్డి చేత శంకుస్థాపన





సంగారెడ్డి, సెప్టెంబర్ 02( నవభూమి ప్రతినిధి): మహబూబ్ సాగర్ (కింది బజార్ చెరువు) సుందరీకరణ కోసం రూ.500 కోట్లతో భారీ ప్రాజెక్టుకు రూపకల్పన పూర్తి చేశారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేత శంఖుస్థాపన జరగనుంది. ఈ ప్రాజెక్టుపై టీజీఐఐసి చైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జగ్గారెడ్డి, కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం జరిగింది. హెచ్ఎండిఏ , మున్సిపల్, ఇరిగేషన్, ఆర్డబ్ల్యుఎస్ అధికారుల సమక్షంలో ప్రాజెక్టుకు సంబంధించిన వీడియో, పిపిటి ప్రదర్శించారు.ప్రాజెక్టులో భాగంగా చెరువు అభివృద్ధి, 20 కోట్లతో భారీ శివుడి విగ్రహం, విగ్రహం వరకు కేబుల్ బ్రిడ్జ్, సోమేశ్వర ఆలయం అభివృద్ధి, 23.5 ఎమ్మెల్డి ట్రీట్మెంట్ ప్లాంట్, సైకిల్ ట్రాక్, రెండు లేన్ల బీటీ రోడ్, బతుకమ్మ ఘాట్, బోటింగ్ డెక్, వాటర్ థీమ్ పార్క్, ఐలాండ్స్ వంటి ప్రత్యేక ఆకర్షణలను ప్రతిపాదించారు. ప్రాజెక్ట్ రెండవ దశలో రూ.65 కోట్లతో డీసిల్టింగ్, రూ.9 కోట్లతో సంగమేశ్వర ఆలయ అభివృద్ధి, చిల్డ్రన్ ప్లే ఏరియా, ఫిజికల్ హ్యాండీక్యాప్డ్ మరియు వృద్ధుల కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించనున్నారు. ల్యాండ్ అక్విజిషన్ కోసం రైతులకు ప్రైవేట్ మార్కెట్ రేట్లను పరిగణనలోకి తీసుకోవాలని జగ్గారెడ్డి అధికారులను ఆదేశించారు.వచ్చే వినాయక చవితి, బతుకమ్మ పండుగ నాటికి మొదటి దశ పనులు పూర్తి చేసేలా లక్ష్యాన్ని నిర్ణయించారు. అనంతరం జగ్గారెడ్డి, కలెక్టర్‌తో కలిసి ప్రాజెక్ట్ ప్రదేశాన్ని పరిశీలించి, గతంలో స్వంతంగా ?50 లక్షలు ఖర్చుచేసి చేపట్టిన మున్సిపల్ డ్రైనేజీ వాటర్ డైవర్షన్ పనుల వివరాలను ఆయన తెలియజేశారు.

# మహాదేవపురం కాలనీ చౌరస్తాలో దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





కుత్బుల్లాపూర్– సెప్టెంబర్ 2:(నవభూమి ప్రతినిధి) నియోజకవర్గం పరిధిలోని మహాదేవపురం కాలనీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మహనీయుడి విగ్రహాన్ని ఆవిష్కరించారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన నాయకుడి విగ్రహం ఏర్పాటుచేసుకోవడంచాలాసంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కెకెయం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ ,విగ్రహ దాత ఆర్గనైజర్ రామచంద్రారెడ్డి , వైఎస్సార్ సిపి నాయకులు సాతాల గోపాల్ మహదేవపురం కాలనీ అధ్యక్షులు వెంకట రెడ్డి ,ప్రధాన, కార్యదర్శి ప్రసాద్ దుగ్గాల , సొంటి రెడ్డి పున్నారెడ్డి, అసోసియేషన్ సభ్యులు జగదీశ్ రెడ్డి ,ప్రవీణ్ కుమార్ ,దిలీప్ కుమార్ ,మహేశ్వర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామ కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి యాదగిరి చారి ,శ్రీనివాసరావు గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లి మున్సిపాలిటీలో సమస్యలను పరిష్కరించండి

- కొంపల్లి మున్సిపల్
- జేపి అధ్యక్షులు పెద్దబుద్ధుల సతీష్ సాగర్,
- సమస్యల పరిష్కరించకపోతే ఉద్యమిస్తా



కుత్బుల్లాపూర్ – సెప్టెంబర్ 2:(నవభూమి ప్రతినిధి) కొంపల్లి మున్సిపల్ పరిధిలో తాండవిస్తున్న సమస్యలను పరిష్కరించాలని, బీజేపీ జిల్లా ఉపాధ్యకులు రాజిరెడ్డి ఆధ్వర్యంలో, కొంపల్లి బీజేపీ అధ్యక్షుడు పెద్దబద్దుల సతీష్ సాగర్ కొంపల్లి కమిషనర్ కృష్ణ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా గుంటల్లో, రోడ్డులపైనమురుగు నీరు నిలువుండట నివాససముదాయాల మధ్యలో పిచ్చిమొక్కలు, చెత్త చెదారం పెరిగిపోవడంతో దోమలు పెరగడంతో, స్థానికంగా ప్రజలు అనేక సీజనల్ రోగాల బారినపడటమే కాకుండా ప్రాణాలు కోల్పోయే పరిస్థితి నెలకొంది. కొంపల్లి మున్సిపాలిటీలో శ్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు లేకపోవడం, అనేక కాలనీలలో ఇప్పటికీ వీధిదీపాలు లేకపోవడం, గుంతలమయమయిన రోడ్డు, డ్రైనేజీ సమస్యలు, కుక్కల బెడద ఇలాంటి చాలా సవాలక్ష సమస్యలతో కొంపల్లి మున్సిపల్ ప్రజలు అనునిత్యం నరకయాతన అనుభవిస్తున్నారని. ఈ సమస్యలకు యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి సరిత రావు, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు బుర్గుబావి అశోక్, అసెంబ్లీ కోకన్వీనర్ శివాజీ రాజు, కొంపల్లి పట్టణ కోశాధికారి ఉప్పరి మహేందర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి నాయకులు, కార్పొరేటర్ రావుల శేషగిరి





**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 2:(నవభూమి)** రావినారాయణ రెడ్డి నగర్ ఈస్ట్ లో శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక దేవాలయం కమ్యూనిటీ హాల్ నందు ఈరోజు వినాయకుడికి దర్శించుకున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్రావులశేషగిరివారితోపాటు మేనేజర్ రోహిణి మేడం మురళీకృష్ణ భాస్కర్ సోమేశ్ నాగేష్ చిన్న మురళి ప్రభాస్ కుమార్ కుమార్ తదితరులు పాల్గొనిఅనంతరంరావినారాయణరెడ్డి నగర్ రహదారి వాటర్ లీకేజ్ సమస్య కూడా పరిశీలించారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# గణనాథుని దర్శించుకొని పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు పుప్పాల భాస్కర్



**కుత్బుల్లాపూర్- సెప్టెంబర్ 2:(నవభూమి ప్రతినిధి)** నియోజక సూరారం డివిజన్ పరిధిలోని సంజయ్ గాంధీ నగర్ లో వివిధ కాలనీలో ఏర్పాటుచేసిన గణనాధుల మండపాలను సూరారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ సందర్శించి పూజా కార్యక్రమంలో పాల్గొని అనంతరం కమిటీ వారు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గార్లలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 2:** దివంగత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంగళవారం గార్ల లో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్ లోని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి రాజశేఖర్ రెడ్డి కృషిని మననం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మహబూబాబాద్ జిల్లా నాయకుడు గుండా వెంకట్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ గౌడ్, షేక్ యాకుబ్ పాష,బానోతు హోతిరాం, రాము, భూక్యా బాబు లాల్, వెంకటేశ్వర్లు, శ్రీను గౌడ్, మల్లి బాబు, రావూజీ, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాత వైఎస్సార్: మేడ్చల్ కాంగ్రెస్ నాయకులు



**మేడ్చల్- సెప్టెంబర్ 2 : (నవభూమి ప్రతినిధి )** మేడ్చల్ లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసిఘననివాళులునివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి ,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మేడ్చల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వై ఎస్ రాజశేఖర్ రెడ్డిసుపరిపాలన,అభివృద్ధి,రాజనీతిగ్నమైన ఆలోచనలు ఎప్పటికి మర్చిపోలేనివాన్నారు.వై ఎస్ ఆర్ వ్యవసాయానికి ఉచిత విద్యుత్,పేదలకు ఇందిరమ్మ ఇళ్లు,మహిళ సంఘాల అభివృద్ధికి పావలా వడ్డీకే రుణాలు అందించారాని గుర్తుచేశారు. ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో రాజీవ్ ఆరోగ్య శ్రీ,,108,104 అలాగే విద్యార్థుల భవిషత్తు దృష్ట్యా ఫిజు రియంబర్స్మెంట్ ఇలా అనేక పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్ర అభివృద్ధికి చాలా కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దుర్గం శివ శంకర్ ముదిరాజ్,రేగు రాజు కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ కురుమ,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ,ప్రభాకర్,మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు జాకట దేవరాజ్,కౌడే మహేష్ కురుమ,పెంజర్ల స్వామి యాదవ్,నడికొప్పు నాగరాజు ముదిరాజ్,బత్తుల శివ కుమార్ యాదవ్,మర్రి నర్సింహ్మా రెడ్డి,రొయ్యపల్లి మల్లేష్ గౌడ్,బత్తుల మధుకర్ యాదవ్,పాలకుర్తి రాఘవేందర్ గౌడ్,లక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యూ ఐ ప్రధాన కార్యదర్శి మామిండ్ల రాహుల్ యాదవ్,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షులు దండు శ్రీకాంత్,మేడ్చల్ మున్సిపాలిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రేమలత,గౌర్లమల్లీశ్వరి,వినోద,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ పాషా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్నగారి సంతోష్ గౌడ్,బర్ల సంతోష్ ముదిరాజ్,కనకాల నాగభూషణం ,గోమారం బాల్ రెడ్డి,బండి శ్రీనివాస్ గౌడ్,వరదా రెడ్డి,సురేందర్ ముదిరాజ్,భేరి ఈశ్వర్,టైలర్ రాజు గౌడ్,సందపురం శివ కుమార్ కురుమ,దుర్గం వెంకటేష్ ముదిరాజ్,మేకల రాజశేఖర్ రెడ్డి, నడికొప్పుల రంజిత్ ముదిరాజ్, మల్లేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల్‌ను కాపాడేందుకు అందరం కలిసి పోరాడుదాం

## ■ బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 2:(నవభూమి ప్రతినిధి)** ఘట్కేసర్ లోని గురుకుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బన్సిలాల్ వ్యాస్ 69 వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన హెూమం కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనమాట్లాడుతూ సమాజ ఉన్నతి కొరకు తనను తాను త్యజించి వారే నిత్య చిరంజీవిగా నిలిచిపోతారు.అదే విధంగా వ్యాస్ గురుకుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి వందలాది ఎకరాలను దానం చేసిన గొప్ప వ్యక్తి..భారత స్వాతంత్రోద్యమ సమయంలో గొప్ప పోరాటాన్ని ప్రదర్శించి జైలుకు వెళ్ళిన యోధుడు వ్యాస్ జీ.స్వాతంత్ర్యానికి పూర్వమే 1942 లో 25 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసి ఘట్కేసర్ లో నెలకొల్పిన గురుకుల్ విద్యా సంస్థల్లో విద్యనభ్యసించిన అనేక మంది నేడు సమాజంలో చట్ట సభసభ్యులుగా,ఉన్నతాధికారులుగా వ్యాపారస్తులుగా తమదైన శైలిలో రాణిస్తున్నారు.నేటి హైదరాబాద్ గుండె కాయ వంటి శేరిలింగంపల్లి పరిసర ప్రాంతాల్లో వందలాది ఎకరాల భూములు వేలాది కోట్ల విలువను కలిగి ఉన్నాయి. కానీ ఆ విలువైన భూములు నేడు భూ భాకసురుల చేతిలో చిక్కుకొని పోయాయిబన్సిలాల్ వ్యాస్ . సంకల్పం పేద ప్రజల విద్యా వ్యాప్తికి ఏర్పాటు చేసిన గురుకుల్ విద్యా సంస్థ భవిష్యత్ నేడు అంధకారంలోకి నెట్టి వేయబడ్డాయి. గురుకుల్ ట్రస్ట్ గత వైభవాన్ని పునరుద్ధరణ కొరకు సమాజంలో రాజకీయాలకు అతీతంగా అందరూ ముందుకు రావాలి.ప్రభుత్వం ఈ విద్యా సంస్థ మౌలిక సదుపాయాలు కల్పన కొరకు యుద్ధ ప్రతిపాదికన నిధులు మంజూరు చేయాలి.బన్సిలాల్ వ్యాస్ స్థాపించిన విద్యా సంస్థ ద్వారా విద్యనభ్యసించిన నేను తప్పక ఈ విద్యా సంస్థ మనుగడ కొరకు తప్పక నా వంతు కృషి చేస్తాను. ఈ కార్యక్రమంలో రైతు సహకార సంఘం చైర్మన్ రాంరెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ రెడ్డి పెద్దలు విశ్రాంత ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఐడీఎల్ చెరువు వద్ద గణేశ్ నిమజ్జన ఏర్పాట్లు

## ■ సైబరాబాద్ పోలీసు ఉన్నతాధికారుల పరిశీలన



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబరు 2 :** కూకట్ పల్లి ఐడిఎల్ చెరువు వద్ద గణేశ్ నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లను సైబరాబాద్ పోలీసు ఉన్నతాధికారులు మంగళవారం పరిశీలించారు. గణేశ్ నవరాత్రుల సందర్భంగా ప్రజలు పెద్ద సంఖ్యలో విగ్రహాలను నిమజ్జనం చేయడానికి వస్తారని, వారి భద్రతకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వారు తెలిపారు. సైబరాబాద్ కమిషనర్ సైబరాబాద్ పోలీస్ కమిషనర్ మహంతి, బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, కూకట్ పల్లి ఏసిపి రవికిరణ్ రెడ్డి, కూకట్ పల్లి సీఐ కెవి సుబ్బారావు, తో పాటు ట్రాఫిక్ శాఖ అధికారులు ఐడిఎల్ చెరువును సందర్శించి, నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రహదారి మార్గనిర్దేశం, ట్రాఫిక్ డైవర్షన్, భద్రతా చర్యలపై సమీక్షించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశిస్తామని కమిషనర్ చెప్పారు. అదేవిధంగా చెరువు పరిసరాల్లో లైటింగ్, బారికేడింగ్, క్రేన్ల వసతి, వైద్య సిబ్బంది, అత్యవసర వాహనాల అందుబాటు వంటి అంశాలపై సమగ్రంగా చర్చిస్తామన్నారు. నిమజ్జనం సమయంలో ప్రతి విభాగం అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అనంతరం కూకట్ పల్లి ఎస్హెచ్ఓ కేవీ సుబ్బారావు మాట్లాడుతూ.. గణేశ్ నిమజ్జనం సమయంలో ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని, అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తిస్థాయిలో చేస్తున్నామని తెలిపారు

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి





**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 2:(నవభూమి ప్రతినిధి)** మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా గురజాల నియోజకవర్గం ఎన్ఆర్ జీ టీమ్ వారు ఏర్పాటు చేసినటు వంటి వృద్ధుల అనాధాశ్రమంలో వారితో కలిసి పండ్లు ,భోజనాలు ఏర్పాటు చేసినటు వంటి కార్యక్రమంలో నన్ను భాగస్వామ్యం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేసిన. మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ శ్రీ సొంటిరెడ్డి పున్నారెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. హైదరాబాదులో ఎటువంటి ప్రాబ్లమ్స్ ఉన్న మా దృష్టికి తీసుకు చేతనయినంత వరకు సహాయ సహకారాలు అందజేస్తానని తెలియజేయడం జరిగింది

## గణనాథుని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించిన మేడ్చల్ కాంగ్రెస్ ఇన్చార్జి తోటకూర వజ్రేశ్ యాదవ్



**మేడ్చల్ - సెప్టెంబర్ 2 (నవభూమి ప్రతినిధి)-** నియోజకవర్గం, పోచారం మున్సిపాలిటీలోని సద్భావన టౌన్షిప్ డి బ్లాక్ లో శ్రీలక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాదుని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొని నూతన గణేష్ మండపాన్ని ప్రారంభించిన మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ .. ఈ కార్యక్రమంలో వారితోపాటు మేడ్చల్ బి బ్లాక్ అధ్యక్షులు మహేష్ గౌడ్ పోచారం మున్సిపల్ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , కాంగ్రెస్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ,బద్దం నర్సింహా రెడ్డి,మెట్టు తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## మరువలేనివి మహానాయకుడు వైఎస్సార్

**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 2:(నవభూమి ప్రతినిధి)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్మాజీ ముఖ్యమంత్రివర్యులు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించిన.మాజీ టిపిసిసిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రిగా సేవలందించారు. ప్రజా సంక్షేమానికి, ముఖ్యంగా రైతులు, పేదల కోసం తీసుకువచ్చిన పథకాల ద్వారా ఆయన రైతు బంధుప్రజల నాయకుడు గుర్తింపు పొందారు. ఆయన ప్రారంభించిన ముఖ్యమైన పథకాలలోఆరోగ్యశ్రీ పేదలకు ఉచిత వైద్యసేవలురైతులకు –ఉచిత విద్యుత్ విద్యార్థులకోసంఫీజురీయింబర్స్మెంట్జలయజ్ఞం108 సేవలుఇలా చెప్పుకుంటూ పోతే ప్రజల కోసం ఆయన చేసిన సేవలు మరువలేనిది మరపురానివి.ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిద్దాం.



# గణనాథుని దర్శించుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 2:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేటలోని శ్రీ చైతన్య అసోసియేషన్ సభ్యులుమాజీ సర్పంచ్, 24వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ అర్కల అనంతస్వామి ముదిరాజ్) వారు ఏర్పాటు చేసిన గణనాథుని దర్శించుకున్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, మాదాస్ వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ కుంట్ల అమర్నాథ్, దుండిగల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ శామీర్పేట్ రంగయ్య, 24, 25 వార్డు ప్రెసిడెంట్లు గండిగూడెం రమేష్, ఉప్పరి లక్ష్మణ్, మాజీ వార్డు సభ్యులు బాలకృష్ణ మరియు స్థానిక నాయకులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 2:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఈరోజు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళలు, కార్యకర్తలతో కలిసి చౌరస్తాలోని దివంగత మాజీ ముఖ్యమంత్రి, సంక్షేమప్రాధాత డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు కాలినడకన బయలుదేరి ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ పేదల సంక్షేమ పథకాల పితామహుడు, రైతు భాంధువుడు, అపర భగీరథుడు, ఆరోగ్యశ్రీ ప్రధాత, వైఎస్ సార్ అని కొనియాడారు. పేద ప్రజల గుండెల్లో చిరుస్థాయిగా నిలిచిపోయే గొప్ప నాయకుడు వైఎస్ సార్ అన్నారు..ఈ కార్యక్రమంలో కెకెయం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, ఎక్స్ కౌన్సిలర్ జయరాం, ఎక్స్ కౌన్సిలర్ రంగారావు, సిహెచ్ బుచ్చిరెడ్డి,బి శివకుమార్ గౌడ్, కూన రాఘవేంద్ర గౌడ్, రషీద్ బేగ్, చాంద్ పాషా, పెంటయ్య ముదిరాజ్, చౌడా శ్రీనివాస్, బాలప్ప, టిల్లు, పవన్ గుప్తా, షాకీర్, మధుసూదన్, కే శంకర్, గుబ్బల రమణ, మల్లం శీను, తోకల శ్రీను, రంగనాథ్, ఎల్లయ్య, అరుణ్ కుమార్, బిల్లా, పిల్లి ఆంజనేయులు, మురళి, దినేష్, తౌఫిక్, గోపాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, వెంకటేష్ యాదవ్, లింగం యాదవ్, డాన్ శీను, అలివేలు, పూలమ్మ, శ్యామల, అరుణ, కిషో రి, కృష్ణ గౌడ్, మక్బుల్ బాయ్, వాణి, రఘు



యాదవ్, జాంగిర్, గౌరిశెట్టి శివ, మురళి గౌడ్, రజాక్, రమేష్ గౌడ్, లక్ష్మణ్, వెంకట్, పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు, యువజన పార్టీ నాయకులు, ఎన్ఎస్ యుఐ నాయకులు,అభిమానులతో పాటు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ సేవలు చిరస్మరణీయం

■ బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**కుత్బుల్లాపూర్- సెప్టెంబర్ 2:(, నవభూమి ప్రతినిధి)** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలకు అందించిన సేవలు అపారమని, ఆయన ఆశయాలు చిరస్మరణీయమని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. వైఎస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం గాజులరామారం మహాదేవపురం కాలనీలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి శైలజానాథ్, వైఎస్సార్ పార్టీ అధికార ప్రతినిధి శ్యామల తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, రైతులకు ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి పథకాలతో ప్రతి కుటుంబం లాభం పొందిందని అన్నారు. పేద ప్రజలకు




అండగా నిలిచి, వారి జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడిగా వైఎస్సార్ చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. ఈ విగ్రహం యువతకు నిరంతరం ప్రేరణనిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి స్థానిక వైఎస్సార్ అభిమానులు విశేష కృషి చేశారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత రామచంద్రరెడ్డి, వెంకటరెడ్డి, గోపాల్, మల్లు సురేంద్రరెడ్డి, వెంకటస్వామి రెడ్డి, శ్రీరాం రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, ఉత్తమ్ రెడ్డి, కేఆర్ఈ రాయల్ అడ్వకేట్ ధనుంజయ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆహ్వాన కమిటీ సభ్యులు, వైఎస్సార్ అభిమాని మల్లు సురేంద్రరెడ్డి చేతుల మీదుగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి మెమొంటో అందజేసి సత్కరించారు.

## విఘ్నేశ్వరుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 2:(నవభూమి ప్రతినిధి)** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ కాలనీలలో వినాయకుని మండపాలలో ప్రత్యేక పూజలు పాల్గొని 191 ఎన్టీఆర్ నగర్ లోని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, కాలప్ప, శివప్ప, రవి, శివ, చిన్న, అరుణ్, సంతోష్, శివకాశి, చరణ్, శివమణి, రాజు, ఉమా, సాయి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం ఏర్పాట్లును పరిశీలించిన కమిషనర్,సిఐ





**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 2:(నవభూమి ప్రతినిధి)** గణేష్ నిమజ్జనం లో భాగంగా, కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ , దుండిగల్ పోలీస్ స్టేషన్ సిఐ పి. సతీష్ నిమజ్జన కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను, భారీ కేట్లు క్రేన్లు, పార్కింగ్, మరియు ఇతర సౌకర్యాలను పరిశీలించినారు, దొమ్మర పోచంపల్లి లోని కుడికుంట చెరువును, బరంపేట లోని పెద్ద చెరువు, మల్లంపేటలోని కత్వ చెరువు, దుండిగల్ లోని పెద్ద చెరువు, గాగిలాపూర్ లోని కోతినారు చెరువు , శంభుపూర్ లోని సాకిన్ చెరువు వద్ద ఉన్న ఏర్పాట్లను పర్యవేక్షించినారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ బి సురేందర్ నాయక్, వాట్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ఈ అండ్ ఎం డైరక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తిరుమలరావు

**కొత్తగూడెం సెప్టెంబర్ 2 నవభూమి ప్రతినిధి:** జనరల్ మేనేజర్ (ఈ అండ్ ఎం) సిహెచ్‌పి గా పనిచేస్తూ సింగరేణి సంస్థ డైరక్టర్(ఈ అండ్ ఎం) గా నియామకమైన ఎం.తిరుమల రావు మంగళవారమున సింగరేణి ప్రధాన కార్యాలయము లోని డైరక్టర్ ఛాంబర్ నందు పదవీ బాధ్యతలు చేపట్టారు.

# గణపతి నవరాత్రి వేడుకల్లో పాల్గొనాలి

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని ఆహ్వానించిన ప్రజలు







**కుత్బుల్లాపూర్- సెప్టెంబర్ 2:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు నికార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు .కూకట్పల్లి ఏమ్మెల్యే మాధవరం క్రిష్ణ రావు కూడా ఉన్నారుఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.

అనంతరం గణపతి నవరాత్రి ఉత్సవాల భాగంగా వేడుకల్లో పాల్గొనాలని ఎమెల్సీ ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించిన ప్రజలు.

## వైఎస్సార్‌కు ఘన నివాళులు అర్పించిన మాజీ డిప్యూటీ

## మేయర్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 2:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ ఏనుగుల బొమ్మ వద్ద దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహంకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు , సురేష్ రెడ్డి, చిట్ల దివాకర్,బాలాజీ నాయక్, పెద్దిరెడ్డి సుజాత. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబాశివా రెడ్డి, కుమార్ రెడ్డి, దండుగుల స్వామి, స్టాలిన్ రెడ్డి, ముత్యాలు, బిక్షపతి, దివాకర్ రెడ్డి, శివ, మెహబూబ్, గౌస్, వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి అభిమానులు, వైయస్ (వెంకటేశ్వరులు), శ్రీకాంత్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఆర్ కె, ఏవి రెడ్డి, నారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, వీర రెడ్డి, రవీందర్, లక్ష్మాజీ, కృష్ణ మూర్తి, శ్రీకాంత్ రెడ్డి, మహిళా నాయకులు నార్మదా,లలిత రెడ్డి, నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు

# ఎలక్ట్రికల్ వాహనాల విద్యపై జేఎన్‌టీయూహెచ్‌లో 3 రోజుల వర్క్‌షాప్

- రాష్ట్రంలోని 20కిపైగా కళాశాలల నుంచి పారిశ్రామిక వేత్తలు, పరిశోధకులు, అధ్యాపకులు హాజరు
- రాబోయే రోజుల్లో ఈవీల వాడకం మరింత పెరిగే అవకాశం
- సెప్టెంబర్ 2 నుంచి 4 వరకు కొనసాగనున్న వర్క్ షాప్







**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 2 :** ఎలక్ట్రికల్ వాహనాల విద్యకు సంబంధించి ఎ సిస్టమ్స్ అప్రోచ్ టు ఎలక్ట్రిక్ వెహికల్ ఎడ్యుకేషన్ అనే అంశంపై జేఎన్‌టీయూహెచ్‌లోని యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం, మ్యాథ్‌వర్క్స్ సహకారంతో మూడు రోజుల వర్క్‌షాప్‌ను ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవానికి తెలంగాణలోని 20కి పైగా కళాశాలల నుంచి పారిశ్రామికవేత్తలు, పరిశోధకులు, అధ్యాపకులు హాజరయ్యారు. వర్క్‌షాప్ ద్వారా ఈవీల రంగంలో 'శిక్షకులకు శిక్షణ' ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వి. నరసింహ రెడ్డి మాట్లాడుతూ, ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో పరిశోధనలు భారత ఆర్థిక వ్యవస్థకు చాలా ముఖ్యమని అన్నారు. రాబోయే రోజుల్లో ఈవీల వాడకం మరింత పెరిగే అవకాశం ఉందని, ఈ క్రమంలో ఈవీలకు సంబంధించిన నైపుణ్యం కలిగిన నిపుణుల అవసరం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ మూడు రోజుల వర్క్‌షాప్‌లో మల్టీ డొమైన్ ఫిజికల్ సిస్టమ్ మోడలింగ్, కంట్రోల్ సిస్టమ్ డిజైన్, హార్డ్‌వేర్ ఇంటిగ్రేషన్, బ్యాటరీ మోడలింగ్, సిస్టమ్ లెవల్ మోడలింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పిస్తారని చెప్పారు. ఈ వర్క్‌షాప్ సెప్టెంబర్ 2 నుంచి 4 వరకు కొనసాగుతుంది. ఈ కార్యక్రమం లో జేఎన్‌టీయూహెచ్ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. రఘురామ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం కన్వీనర్ డాక్టర్ కె. హెచ్. ఫణి శ్రీ, ప్రొఫెసర్, హెడ్, కోఆర్డినేటర్ డాక్టర్ డి. కిరణ్ కుమార్, ఇతర సీనియర్అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు

# మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

## నివాళి అర్పించిన కాంగ్రెస్ నేత తుంబూరు దయాకర్ రెడ్డి



జూలురుపాడు,సెప్టెంబర్ 02 (నవభూమి ప్రతినిధి)- ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళ వారం ఘన నివాళి అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ నాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై ప్రధాన రహదారిలో కొమురం భీమ్ చౌరస్తాలో గల వై యస్ ఆర్ విగ్రహానికి లేళ్ల వెంకటరెడ్డి తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై యస్ ఆర్ దార్శనికత కలిగిన నాయకుడని,కాంగ్రెస్ పార్టీకి అత్యంత విధేయుడని కొనియాడారు.రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసి పేదల జీవన ప్రమాణాలను పెంపొందించారని తెలిపారు. ఆయన ప్రజా ప్రస్థానం పాదయాత్ర ద్వారా దశాబ్ద కాలపు తెలుగు దేశం పార్టీని ఓడించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన ఖ్యాతి ఆయనకు దక్కిందన్నారు.అదే మాదిరిగా బి ఆర్ ఎస్ పార్టీ ని మట్టి కరిపించి కాంగ్రెస్ ను గెలిపించిన ఘనత రేవంత్ రెడ్డికి సొంత మయిందన్నారు. ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంగి లాల్,దుద్దుకూరు మధు,వేల్పుల నరసింహారావు,రామిశెట్టి నాగేశ్వర రావు, ఇళ్లంగి సుందర్ రావు, కొలిపాక వెంకటేశ్వర్లు, మెంతుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో, అశ్వాపురంలో ఘనంగా వైయస్సార్ 16వ వర్ధంతి



అశ్వాపురం సెప్టెంబర్ 2 నవభూమి: మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా అశ్వాపురం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు డాక్టర్ వైయస్సార్ సేవలను స్మరించుకుంటూ ఆయన ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్, 108 అంబులెన్స్ సేవలు, రైతు రుణ మాఫీ, పేదలకు అనేక సంక్షేమ పథకాల గురించి ప్రస్తావించారు. ఆయన పాలనలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందడుగు వేసిందని, పేద ప్రజలకు అండగా నిలిచారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, తుక్కాని మధుసూదనరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, ఉపేందర్, చంచల రాము, విజయ్, గుర్రం చెన్నయ్య తదితరులు పాల్గొని వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నరసింహారావు, విజయ్, ధర్మారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# గణపతి నవరాత్రుల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్, ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులను సన్మానిస్తున్న నిర్వాహకులు

కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 2:(నవభూమి ప్రతినిధి) గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ గారు కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ లయన్స్ యూత్ కమిటీ సభ్యులు వారు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ ప్రత్యేక పూజలో పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో లయన్స్ యూత్ కమిటీ సభ్యులు ప్రవీణ్, ఎర్రోళ్ల విష్ణు, ముద్దసాని మహేందర్, సలీం, చెన్న చెన్న కేశవ్, ఎర్రోళ్ల హరీష్, ఎర్రోళ్ల శివ,,సంజీవ్ రెడ్డి, శివ, స్థానిక నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశయాలు, సేవలు ఆదర్శం

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి
- టెంపుల్ బస్‌స్టాప్ వద్ద విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు
- ఆయన ఆశయాలను నాయకులు స్ఫూర్తిగా తీసుకోవాలి

కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 2 : దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డి ఆశయాలు, సేవలు ఆదర్శప్రాయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మంగళవారం కేపీహెచ్‌బీ డివిజన్ పరిధిలోని టెంపుల్ బస్‌స్టాప్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంతో ఎందరో నిరుపేదల ప్రాణాలను కాపాడారని, ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో వేలాది మంది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. రుణమాఫీ, ఉచిత విద్యుత్ పథకాలతో అన్నదాతకు అండగా నిలిచారని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు తొలి అడుగులు వేసింది వైఎస్సారేనని, హ్యాండ్లూమ్స్, పార్కులు, మూసీ కాలువల ఆధునీకరణ వంటి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రిగా ఎంతో సేవ చేశారని అన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు.



వైఎస్సార్‌కు నివాళులర్పించిన ప్రముఖులు: ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల జశ్వంత్ రావు హాజరై వైఎస్సార్ విగ్రహానికి నివాళు లర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, మేకల మైకెల్, ఏఎంసీ మెంబర్ ఫణీంద్ర కుమార్, కేకేపీ మాజీ ఉపాధ్యక్షురాలు రేష్మ, దార్ల వనజ, యమున, వాణి, సరోజ, యూత్ కాంగ్రెస్ ప్రణీత, కొమ్ము బాబురావు, జీఎల్ఎన్ రెడ్డి, తులసి రెడ్డి, ఉపేందర్ రెడ్డి, నాగిరెడ్డి, జయచంద్రరెడ్డి, రామానుజన్ రెడ్డి, మహేష్, రామకృష్ణారెడ్డి, శ్రీధర్ చారి, గిరి నాయుడు, బుడ్డో రాంబాబు, సుభాష్ నాయుడు, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బొజ్జ గణపయ్యను శిరస్సుపై మోస్తూ శోభాయాత్ర



ఖైరతాబాద్ సెప్టెంబర్ 02 (నవభూమి ప్రతినిధి) ఉమా పుత్రుడు, శ్రీ పార్వతి పరమేశ్వర తనయుడుకి.. బొజ్జ గణపయ్యకు శిరస్సు పై మోస్తూ శోభాయాత్రలో పెన్సిల్ ఆర్టిస్ట్ సోదరులు కుందన్ కార్తీక్ 5వ రోజున పటాన్చెరు లో గౌతంనగర్ శ్రీ విఘ్నేశ్వర స్వామి లడ్డూ వేలంపాట శోభాయాత్ర ఘనంగ నిర్వహించారు - బీజేపీ జిల్లా మహిళా మోర్చా శ్రీమతి కొల్లోల సుజాతలి పటాన్చెరు పట్టణం లోని గౌతంనగర్ కాలనీలోని వినాయక చవితిరోజులు మండపాల వద్ద 5 రోజులు శ్రీ విఘ్నేశ్వర స్వామి కి ప్రతిరోజు స్వామిని భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహించారు. హైదరాబాద్ యువ పెన్సిల్ ఆర్టిస్ట్ చిట్ల సోదరులు కుందన్, కార్తీక్ ముదిరాజ్ శ్రీ విఘ్నేశ్వర స్వామికి 31 ఆగస్టు రాత్రి ఏ 12:00 గంటలకు ఆదివారం 5వ రోజున, భారీ ఊరేగింపుతో శిరస్సున మోస్తూ శోభాయాత్ర నిర్వహించారు, బీజేపీ జిల్లా మహిళా మోర్చా శ్రీమతి కొల్లోల సుజాత హైదరాబాద్ చెందిన ఆధ్వర్యంలో అంగరంగా వైభవంగా లడ్డూ వేలంపాట గణేష్ శోభాయాత్ర ప్రారంభమైంది. విఘ్నేశ్వర స్వామికి పూజలు తరువత లడ్డు వెలంపటలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పటాన్చెరు కు చెందిన దంపతులు - రాజు ముదిరాజ్, వినోద్ ముదిరాజ్,



సాయి చందు ముదిరాజ్ , నాగసాని జగదీష్ ముదిరాజ్ %డ% పవర్, తదితరులు పలుగొన్నారు. తదుపరి శ్రీ విఘ్నేశ్వర స్వామికి స్వామి శోభాయాత్ర లో విద్యుత్ అలంకరణ నృత్యాల తో యువకులు చిన్నారులు మహిళలు బతకమ్మ పాటలతో శోభాయాత్రలో పలుగొన్నారు. ఈ ఆధ్యాత్మిక శోభాయాత్ర భారీ గణపయ్య భక్తజనులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పటాన్చెరు లోని సాయి చెరువులో శ్రీ మహా గణపయ్య నిమజ్జనం శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం ఉదయం 01 సెప్టెంబర్, రోజు న గంగమ్మ తల్లి వడికి, చేర్చారు భక్తులు .

ఈ ఆధ్యాత్మిక శోభాయాత్రలో శివ చిట్ల మీడియా సంచాలకులు, శ్రీకాంత్ %డ% సునీత దంపతులు, హైదరాబాద్ యువ పెన్సిల్ ఆర్టిస్ట్ చిట్ల సోదరులు కుందన్, కార్తీక్ ముదిరాజ్, సంజన, స్ఫూర్తి, భావన, కన్నయ్య, హారిక, సాయి తేజ, తదితరులు పలుగొన్నారు..